తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

# అర్జీ దారులను... తిప్పుకోవద్దు

**- రెవిన్యూ అధికారులను కోరిన ఎమ్మెల్యే సునీల్‌కుమార్**

వాకాడు, మే 29 ప్రభాతవార్త: తాను నియోజకవర్గ అసైన్మెంట్ కమిటీ చైర్మన్ అని నేను కోరేది ఒకటే పేదోలు సమస్యలుతో వస్తే తిప్పుకోవద్దని, త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలన్ని గూడూరు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ రెవెన్యూ అధికారులను కోరారు. శుక్రవారం తహాసిల్దార్ కార్యాలయం ఆవరణంలోని ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థపై అపారమైన నమ్మకం తనకు ఉందని అన్నారు. తిరుపతి జిల్లాకు వచ్చిన జాయింట్ కలెక్టర్ మంచి పనివారని, ఆయన ఆసక్తి చూస్తే, కానీ పని అంటూ ఏమీ ఉండదన్నారు. ఆయన వచ్చాడంటేనే, తాను కూడా వచ్చానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండలంలోని ఎస్సీ,ఎస్టీ పేదోల భూములు ఆక్రమించుకొని రొయ్యల సాగు చేసుకుంటున్నా, పెద్దోళ్ళు గురించి కూడా నాకు తెలుసు అని నష్టపోయిన పేద రైతులు ముందుకు వచ్చి జరిగిన విషయం తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. రెవెన్యూ సమస్యల మీద అర్జీ దారులు వస్తే పలుమార్లు తిప్పుకోవద్దని పక్కాగా ఉంటే పేదోళ్లకి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే కోరారు, రెవెన్యూ సమస్యలు ఉన్నయెడల జాయింట్ కలెక్టర్ ద్వారా జరుగుతాయని ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు, మండలంలోని రెవెన్యూ అధికారులు అర్జీ దారులను పలుమార్లు తిప్పుకోకుండా, ఆ సమస్య మీద ఎలాంటి ఒత్తిడి ఉన్న, కోర్టు సమస్య ఉన్న, డిస్ప్యూటీ ఉన్న ఆ అర్జీదారుడికి రెవిన్యూ అధికారులు వెంటనే తెలపాలని కోరారు. మిగులు భూములు ఉన్న, ఇంటి నివేశ స్థలాలు ఉన్న తన దృష్టికి తీసుకుని వస్తే పేదోళ్ళకి పంపిణీ చేస్తామని రెవెన్యూ అధికారులకు తెలిపారు. జాయింట్ కలెక్టర్ రోనంకి గోవింద రావు, ఆర్డీవో దేవేంద్రరెడ్డి, తహాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పాపరెడ్డి పురుషోత్తంరెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్‌రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దువ్వూరు జనార్దన్ రెడ్డి, కృష్ణమూర్తి, ద్వారక నాథ్‌రెడ్డి, అరుణ్ కుమార్, చరణ్‌రెడ్డి, దినకర్ బాబు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ...

# ఇద్దరు దుర్మరణం

**నిర్లక్ష్య మోటారు సైకిల్ డ్రైవింగ్ వల్లే ప్రమాదంనే ప్రాథమిక సమాచారం**



బి.హేమాద్రి



టి.సుధా

కాణిపాకం, 29 మే ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన కాణిపాకం పోలీసు స్టేషన్ పరిధిలోని తిరుపతి- బెంగళూరు ఆరులైన్ల రోడ్డు బొమ్మసముద్రం బ్రిడ్జి వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. సంఘటనకు సంబంధించిన కాణిపాకం పోలీసు కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. పూతలపట్టు మండలం ఎగువ పాలకూర దళితవాడకు చెందిన టి.మహేష్ భార్య టి.సుధా(38) అనే మహిళ చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న తన కుమారుని చూసేందుకు అదే గ్రామానికి చెందిన బి.హేమాద్రి అలియాస్ చంటి (27) అనే యువకుడితో కలిసి శుక్రవారం తెల్లవారు జామున మోటారు సైకిల్‌పై బయలుదేరారు. ఈ నేపథ్యంలో తిరుపతి-బెంగళూరు ఆరులైన్సు రోడ్డులోని బొమ్మసముద్రం బ్రిడ్జి సమీపంలో హేమాద్రి మోటార్ సైకిల్ నడుపుతూ రోడ్డు పక్కన ఉన్న ఇనుప స్థంబాన్ని వేగంగా ఢీ కొన్నాడు. దీంతో తీవ్ర గాయాలకు గురైన హేమాద్రి అక్కడికక్కడే మృతి చెందాడ. అలాగే తీవ్ర గాయాలకు గురైన సుధాను 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెస్తున్నట్లు కాణిపాకం పోలీసు తెలిపారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు దుర్మరణం చెందడంతో ఎగువ పాలకూరు దళితవాడలో విషాదచాయలు నెలకొన్నాయి.

# తీరు మారని... ముగ్గురాయి దోపిడీ దందా!

**-ఓఎన్జిసికి ముగ్గురై సరఫరాలో భారీ గోల్మాల్ -ఆ ప్రైవేట్ కంపెనీలతో కుమ్మక్కైన ఇంటివారే -గతంలో సీసీ కెమెరాలు కళ్ళుగప్పి, ముగ్గురే సరఫరా చేసిన వైనం**



మంగంపేటలో ముగ్గురాయి గనులు

ఓబులవారిపల్లి, 29 మే ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఓఎన్జిసి సంస్థకు మంగంపేటలో మూడు కంపెనీల వారు, ముగ్గురాయిపోవడం ఎగుమతి చేసేందుకు ఓఎన్జిసి కంపెనీతో ఒప్పందాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అంతర్గత బెంచ్ మార్కెట్ విలువ అస్మదీయులకు లీక్ అయినట్లు సమాచారం. 340కోట్ల కంపెనీలకు, 114 కోట్లు లాభం మార్కెట్లో ముగ్గురాయి టన్ను విలువ 8,000 రూ. ఏపీ ఎంబీసీ సంస్థ కంపెనీలకు ఇదే రేటు సరఫరా చేసినప్పటికీ 12,050 రూ. కోడ్ చేసి కంపెనీలో సరుకు లేకపోయినా లక్షల టన్నులు సరఫరా బిట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా ఏడాది ఇదే తరహాలో ముగ్గురై సరఫరా చేసి, ఈ ఏడాది కూడా వీరి ఏమాత్రం తీరు మారలేదని ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గ్రేడ్ తక్కువ గ్రావిటీ తక్కువ వచ్చే ముగ్గురాయిలు బి-గ్రేడ్ ఖనిజం కలిపి, పౌడర్‌ను ఓఎన్జిసికి బ్యాగుల ద్వారా సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సాధారణంగా ఏ సంస్థ అయినా వస్తువును కొనుగోలు చేసేటప్పుడు దాని ధర నిర్దేశించడం ఒప్పందాలు చేసుకోవడం అది ఆనవాయితీగా వచ్చేది. కానీ మంగంపేటలో ఆ మూడు కంపెనీలే సిండికేట్ అయి, టెండర్లు దక్కించుకొని సిండికేట్ అయ్యి, నాసిరకం ముగ్గురాయి పౌడర్ ఎగుమతి చేస్తున్నారని విమర్శలు వున్నాయి. ఓఎన్జిసి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆ సమస్థకు, కుచ్చుటోపీలు పెడుతూ సమస్థను నష్టాలు బాటలో నడిపిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు గగ్గోలు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా మంగంపేటలో, కొందరు ఆడింది ఆట పాడిందే పాటగా, వీళ్ళ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. గతంలోనూ సీసీ కెమెరాలు కల్లుగప్పి ఇంటి దొంగలే కొన్ని కంపెనీలకు వందల టన్నులు, ఏ-గ్రేడ్, బి-గ్రేడ్‌ను అడ్డదారులుగా కంపెనీలకు తరలించినట్లు తెస్తుంది. దాదాపు 15మంది పైనే సిపిఓతో సహా సస్పెండ్ అయిన విషయం పలువురు విమర్శిస్తున్నారు. ఏ బి సి అండ్ డి కనీసం గ్రేడులు ఉన్నప్పటికీ, ఏ గ్రేడ్‌తగ్గుముఖం పడినట్లు సమాచారం. అయినప్పటికీ బి-గ్రేడ్‌నుచ సిఎన్డితో బ్యాలెన్స్ చేసి ముగ్గురాయి పౌడర్‌ను ఆడించి, ఆ తర్వాత గ్రావిటీ తక్కువ, అయినా ఎక్కువ చూపించి, సరఫరా చేసి లక్షల రూపాయల దండుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేకపోయినా ధరలు అధికంగా పెట్టి, కింద నుంచి పైస్థాయి అధికారుల వరకు అందరినీ మభ్యపెట్టి, ఈ నాసిరకం ముగ్గురాయి ఎగుమతి చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి అంతుచిక్కని మాయ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా భారీగా ఓఎన్జిసికి నష్టం వాటిల్లే విధంగా నాశరహం ముగ్గురాయి పోవడంపై, సర్వంచి అభియోగాలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ సంస్థలు అధికారులు ఆలోచించి, పరిశీలించి నాణ్యతమైన ముగ్గురాయి ఎగుమతి చేసుకొని ఓఎన్జిసి కంపెనీ నష్టాలు బాటలో లేకుండా, చూసుకోవాలని పలువురు బిజెపి నాయకులు, కార్మిక నాయకులు కోరుతున్నారు.

# పలు చోరీ కేసుల్లో నిందితుడు అరెస్టు

**-బంగారం, వెండి, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం**



పలు చోరీ కేసుల్లో నిందితుడు గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చూపుతున్న పోలీసులు

సత్యవేడు, మే 29 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కాలమనాయుడు పేట పంచాయతీ గాంధీపురంలో చోటు చేసుకున్న చోరీతో పాటు, నాగలాపురం మండలం కారణి, నాగలాపురం చోరీ కేసులకు సంబంధించి నిందితుడు, యువకుడు గోవర్ధన్‌రెడ్డి (23) స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. సత్యవేడు పోలీస్‌స్టేషన్ లోను, నాగలాపురం పోలీస్‌స్టేషన్‌లో నమోదైన చోరీ కేసుల్లో నిందితుడు గోవర్ధన్‌రెడ్డినుంచి 23 గ్రాముల బంగారం, 30 గ్రాముల వెండి, ఒక ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సాయినాథ్‌చౌదరి, లావణ్య ఆధ్వర్యంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎస్ఐ కథనం మేరకు..సత్యవేడు మండలం కాలమనాయుడు పేట పంచాయతీ గాంధీపురంలో నివసిస్తున్న హిమజ వర్మ ఇంటిలో మే 17వ తేదీ పగలు సమయంలోనే చోరీ చోటు చేసుకుంది. దీనిపై ఫిర్యాదు అందడంతో మే 18వ తేదీ కేసు నమోదు చేశారు. స్థానిక సీఐ మురళీనాయుడు సూచన మేరకు దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలోనే చెన్నై మార్గంలో మే 28వ తేదీ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయట పడింది. ఈ నేపథ్యంలోనే గాంధీ పురం చోరీకి సంబంధించి నేరం చేసినట్టు అనుమానితుడిని అరెస్టు చేశారు. మదనంబేడు గ్రామానికి చెందిన మణి కుమారుడు గోవర్ధన్‌రెడ్డిగా గుర్తించామన్నారు. ఇదేగాక నాగలాపురం పట్టణంలో ఒక ద్విచక్రవాహనాన్ని కారణి గ్రామంలో ఇంట్లో చొరబడి మూడు గ్రాముల బంగారు చోరీకి నిందితుడు గోవర్ధన్‌రెడ్డి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ క్రమంలో నిందితుడు నుంచి నాలుగు లక్షల 50 వేలు విలువ చేసే బంగారం, వెండితో పాటు హీరో హోండాఫ్యాషన్ మోటారు సైకిల్‌ని స్వాధీనం చేసుకున్నారు. గత రెండేళ్లుగా నిందితుడు గోవర్ధన్‌రెడ్డి వేరు వేరు ప్రాంతాల్లో చోరీకి పాల్పడ్డారు. ఇప్పటికే తమిళనాడు పాదర్వేడులో శ్రీసిటీ, మదనంబేడు, వీఆర్ కండ్రిగ వంటి ప్రాంతాల్లో చోరీకి సంబంధించి గత ఏడాది నిందితుడు గోవర్ధన్‌రెడ్డి జైలుకు వెళ్లి వచ్చారు. ఇప్పటికే గోవర్ధన్‌రెడ్డిపై ఐదు చోరీ కేసులు నడుస్తుండగా తాజాగా మరో మూడు కేసులు నమోదు అయ్యాయి. జైలుకు వెళ్ళడం, జైలు నుంచి బయటకు రాగానే యథావిధిగా చోరీలకు పాల్పడడం గోవర్ధన్ రెడ్డికి షరా మామూలుగా మారింది. గంజాయి వినియోగం, మద్యం సేవించడం వంటి దుర అలవాట్లకు బానిస కావడంతో ఒంటరిగానే చోరీకలు పాల్పడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లి నిందితుడి గోవర్ధన్‌రెడ్డిపై పీడీ యాక్టు అమలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. అయితే ఎవరైనా సరే ఇంటిఊరుకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దీంతో పాటు ఆర్థిక స్తోమత ఉన్న వారందరూ ఇంటి లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఏదైనా అత్యవసరం అనిపిస్తే 112కు ఫోన్ చేయాలని ఆయన పేర్కొన్నారు. నిందితుడు గోవర్ధన్‌రెడ్డిని చిత్తూరు కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన వివరించారు. వేరు వేరు చోరీకేసుల్లో నిందితుడు నుంచి రూ.4 లక్షల 50 వేలు విలువ చేసే బంగారం, వెండి సొత్తుతో పాటు ద్విచక్రవాహనాన్ని స్థానిక పోలీసు అధికారులు స్వాధీనం చేసుకోవడంపై జిఆల్ల పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

రాత్రి చంద్రప్రభలో... ఉదయం సూర్యప్రభలో

# ఊరేగిన గోవిందరాజులు



సూర్య ప్రభ వాహనంలో గోవిందరాజస్వామి వారు

తిరుపతి,మే 29ప్రభాతవార్త: తిరుపతిలో గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు అభయ మిచ్చారు. చంద్రుడు ఓషదీశుడు, భగవంతుడు చంద్రుని రూపంలో ఓషధులను పోషిస్తున్నాడనే అర్థంలో చంద్రప్రభవాహనం వుంటుంది. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్ర కాంతమణులు స్రవిస్తాయి. చంద్రుని వల్ల ఆనందం, చల్లదనం కలుగుతుంది. ఉదయం గోవిందరాజస్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. సూర్యభగవానుని తేజస్సును ప్రతిబింబించే ఈ వాహనసేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, కేరళ కళాకారుల డ్రమ్స్, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పిస్తూ గోవిందనామస్మరణతో వీధులను మార్మోగించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓనారాయణ చౌదరి, ఏవిఎస్ఓ శ్రీనివాస రావు, సూపరింటెండెంట్లు చిరంజీవి, శేషగిరి, ఆలయ ఇన్స్పెక్టర్ ధనుంజయ, రంజిత్, భక్తులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

**-నేలకొరిగిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్,చెట్లు -నేలమట్టమైన ఉద్యాన పంటలు**



వి.కోట, మే 29 ప్రభాతవార్త: వి.కోట పట్టణ పరిధిలో శుక్రవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, గాలివాన బీభత్సానికి పలు చోట్ల చెట్లు,విద్యుత్ స్తంభాలు దెబ్బ తిన్నాయి. ఈ క్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామిగుడి సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నేలకూలింది. ఘటన సమయంలో పెద్ద శబ్దంతో ట్రాన్స్‌ఫార్మర్ పడిపోవడంతో ప్రజలు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోవడంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదం జరగకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మత్తు పనులు చేపట్టారు. అలాగే పోలీస్ స్టేషన్ ముందర ఉన్న గర్ల్స్ హైస్కూల్లో భారీ వృక్షం నేలకొరిగింది.అలాగే కుప్పం రోడ్‌లోని యూనియన్ బ్యాంక్ ముందర ఓ చెట్టు నేలకులింది. ముందరదొడ్డి గ్రామపంచాయతీ మద్దిమకులపల్లి గ్రామానికి చెందిన వెంకట రమణాచారి రెండు ఎకరాల బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసం అయింది.అలాగే నేర్నిపల్లి గ్రామ పంచాయతీ దెయ్యలపల్లి గ్రామానికి చెందిన రైతు మోహన్‌కు ఒక ఎకరం బీర తోట నేలమట్టమయింది. లక్ష రూపాయల పెట్టుబడి నెలపాలైంది. పంట నష్టాలను అంచనా వేసి ఉన్న అధికారులకు నివేదిక అందించి పరిహారం అందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

## గాలివాన బీభత్సంతో పంటలకు నష్టం

రామకుప్పం, మే 29 ప్రభాతవార్త: మండలంలో గాలివాన భీభత్సంతో రైతులు సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లింది. గత రెండు రోజులుగా ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల వృక్షాలు నేల కూలాయి. కెంచన బళ్ల, విజలాపురం, వీర్నాగపురం, బాల ఓబనపల్లి, గోవిందపల్లి ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న అరటి, బీన్స్, టమోటా, పూల తోటలు, చిక్కుడు, మొక్కజొన్న, కాకర పంటలు దెబ్బతిన్నాయి.పలుచోట్లపశువులషెడ్లు,విద్యుత్‌తీగలుపాక్షికంగా దెబ్బతిన్నాయి

# బూత్ లెవెల్ ఏజెంట్లు, వైసీపీ నాయకులు డుమ్మా!

**-రోజురోజుకు పట్టు కోల్పోతున్న వైసీపీ క్యాడర్**




రైల్వేకోడూరు రూరల్, మే 29 ప్రభాతవార్త: రైల్వేకోడూరు పట్టణంలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక ప్రైవేటు కళ్యాణ మండపము నందు నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్లు సమావేశానికి నియోజకవర్గానికి చెందిన పుల్లంపేట, రైల్వేకోడూరు ప్రాంతానికి ముఖ్యులు గైర్హాజరు కావడం పట్ల వైసిపి క్యాడర్‌లో కొంత అసంతృప్తి రేకెత్తిస్తోందని కార్యకర్తలు వాపోతున్నారు. ముఖ్యంగా ఎన్నికలలో వైసీపీ పార్టీ ఓడిపోయిన అప్పటి నుండి రైల్వే కోడూరుకు చెందిన వైసిపి నాయకుల్లో భేదాభిప్రాయాలు ఎక్కువ కావడంతో ఏ వర్గంలో వెళ్లాలని ఆలోచనలో వైసీపీ కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అయితే ఈ విషయాన్ని రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి కార్యరూపం దాల్చడం లేదని, కార్యకర్తల్లో నిరుత్సాహం రోజురోజుకు పెరిగిపోతుందని మండలంలో చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా అధిష్టానం ప్రత్యేకంగా బూత్ లెవెల్ ఏజెంట్లు కార్యక్రమానికి 5మండలాలకు చెందిన రావలసిన నాయకులు కొంతమంది, మేము వచ్చేదిలేదని, అధిష్టానం వద్దే తాడోపేడో తేల్చుకుంటామని బహిరంగంగా విమర్శించుకుంటున్నారు. అయితే శుక్రవారం జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్ విషయంలో ఆశించినంత ఉన్నత స్థాయిలో ఈ కార్యక్రమం జరగడం లేదని, అక్కడికి వచ్చిన వైసీపీ కార్యకర్తలు ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరిస్తున్నారన్నారని అంటున్నారు. కొంతమంది బహిరంగంగానే వైసీపీ ద్వారా గెలిచిన నాయకులు శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టినట్లు తెలిసింది.

# లక్షలు వెచ్చించి రోడ్డు వేసారు... గేట్లు అడ్డం పెట్టారు

**-మల మూత్రాలను విసర్జిన నేపంతో మూసివేశారు**



తేరువీధి దిగువ సన్నిధివీధి రోడ్డు మూత వేసిన దృశ్యం

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రూ.కోట్లు వెచ్చించి అవసరం లేకున్నా తేరువీధిలో స్థలం కోనుగోలు చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తేరువీధి నుంచి దిగువ సన్నిధికి రూ.లక్షలు వెచ్చించి చక్కటి సిమెంటు రోడ్డును వేసారు. ఏడాది తిరగక ముందే అక్కడ మలమూత్రాలు విసర్జిస్తున్నారని బారికేడ్లు అడ్డం పెట్టి రోడ్డునుమూసి వేసారు. దాంతో దేవస్థానం విమర్శలు మూటగట్టుకున్నారు. ఒక వేళ మలమూత్ర విసర్జన వల్లనే అయితే, దేవస్థానం వారు ఎదో విధంగా ఈ స్థలాన్ని వినియోగించుకోవడం వల్ల కూడ నివారించ వచ్చును. భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ, షాపింగ్ కాంప్లెక్స్‌లు వంటివి నిర్మాణం చేసి ఈ స్థలాన్ని ఉపయోగంలోని తెచ్చే అవకాశం వుంది.

**దేవస్థానం నిధులు అభివృద్ధికా? వృధాకా?**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు రాబోవు తరాలకు అభివృద్ధి పరచుటకు ఆదాయ వనరులను పెంచుతున్నారు. అయితే ఆలయాధికారుల ఉదాసీన వైఖరితో పలు విమర్శలు, అరోపణలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ పని తీరు పలు విమర్శలకు అవకాశం కల్పిస్తుంది. రాజగోపురం పక్కన (ఉత్తరం) గతంలో ఇక్కడ పని చేసిన మహిళా అధికారి భవిష్యత్తు మాస్టర్ ప్లాన్ అమలుకు ఆవరోధం లేకుండా తేరువీధిలోని పుష్పగిరి మఠం పక్కన ఉన్న మూడు ఇళ్ళను భూసేకరణలో సేకరించారు. వారికి సుమారు రూ.8కోట్లు చెల్లించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అభివృద్ధిలో భాగంగా తేరువీధి నుంచి దిగువ సన్నిధివీధికి లింక్ రోడ్డును నిర్మించుటకు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికపై సిమెంటు రోడ్డును నిర్మించి, ఇది ట్రాఫిక్ నియంత్రణకు ఎంతో అనుకూలంగా ఉండేది. అయితే ఇక్కడ కొందరు మల మూత్రాలను విసర్జిస్తున్నారనే నెపంతో రోడ్డును మూసివేసారు. సుమారు ఆరు నెలలుగా ఈ మార్గం మూసి వేసారు. కోట్లు వెచ్చించి భూములు సేకరించి, రూ.లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మించి బారికేడ్లు అడ్డం పెట్టడానికా? భక్తులు అందించే నిధులకు జవాబుదారి తనం లేదా? అని చర్చించు కుంటున్నారు. ఒక వేళ ఇక్కడ మలమూత్రాలు విసర్జిస్తుంటే పర్యవేక్షించుటకుక ట్టడి చేయటానికి సిబ్బందే లేదా? లెక్కకు మించి సెక్యూరిటిని నిర్వహిస్తున్న దేవస్థానం ఇక్కడ సెక్యూరిటిని నియమించుకోలేరా అనేది ప్రశ్నానార్థకంగా మారింది. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు స్పందించి రోడ్డును తెరిపించాలని కోరుతున్నారు.

# బస్సు షెల్టర్ నిర్మించరా!

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**
**- ఎన్‌హెచ్‌ఐ అధికారులు ఇంత నిర్లక్ష్యమా**



పూతలపట్టు, మే 29 ప్రభాతవార్త

బెంగళూరు నాయుడుపేట జాతీయ రహదారి 2017-2020లో నిర్వహించారు. అయితే సుమారు జాతీయ రహదారి నిర్మించి ఆరు సంవత్సరాలుగా వస్తున్న పలుచోట్ల బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారిపై బస్సు షెల్టర్ లేక పోవడంతో ప్రస్తుతం కాస్తున్న ఎండలకి ప్రయాణికులు రోడ్డుపై ఉండలేక, సమయానికి బస్సులు రాక ప్రయాణికులు నీరసించి పోయి ఆస్పత్రి పాలవుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. జాతీయ రహదారి ప్రక్కల గ్రామాల ప్రజలు వివిధ రకాల పనుల మీద తిరుపతి చిత్తూరు బెంగళూరు పలు ప్రాంతాలకి వెళ్తుంటారు. అయితే బస్సు షెల్టర్ లేనందువలన ఎండకి ఎండుతున్నారు. వానకి తడుస్తున్నారు ఎన్ హెచ్ ఐ అధికారులు పలుమార్లు బస్సు షెల్టర్ నిర్మించండి అని తెలియజేసినప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదని స్థానికలో, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల నుండి గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్నపిల్లలు, చికిత్స నిమిత్తం తిరుపతి హాస్పటల్‌కు వెళుతుంటారు కూర్చోవడానికి స్థలం లేక రోడ్‌లోనే మిట్ట మధ్యాహ్నం ఎండలోనే కింద కూర్చుంటున్నారు. ఎన్‌హెచ్‌ఐ అధికారులు రోడ్డుపై పరిస్థితులు చూస్తుంటారే తప్ప పట్టించుకోవడంలేదని స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్డుపై స్పృహ తప్పి పడిపోవడం జరిగిందని వారిని హాస్పిటల్‌కి తరలించారని ప్రయాణికులు చెప్పారు. స్థానికులు జాతీయ రహదారిపై ప్రయాణం చేయాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారని స్థానికులు నేషనల్ హైవేకి ఇరువైపులా ఉత్సవ విగ్రహాల ఎవరికి ఉపయోగపడకుండా బస్సు షెల్టర్లు సర్వీస్ రోడ్డు నందు కట్టడం చెబుతున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు బస్ షెల్టర్ లేని దగ్గర బస్సు షెల్టర్లు ఇరువైపులా హైవేపై ఉన్న ఖాళీ స్థలంలో అనుకూలంగా ఇరువైపులా బస్ స్టాప్‌లో నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో చీరల పంపిణీ

కుప్పం, మే 29 ప్రభాతవార్త:



కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో పేద మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమంను ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. ఏటా అమ్మవారి జాతర ముగిశాక అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను పేద మహిళలకు పంచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో మహిళలకు చీరలు, గాజులను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ గోపీనాథ్,మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకై భవనాల పరిశీలన

కుప్పం, మే 29 ప్రభాతవార్త :



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. శుక్రవారం కుప్పం పాతపేట రీచ్2లో తొలగించాల్సి ఉన్న భవనాలను కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఆర్అండ్‌బి డిఇ దస్తగిరి పరిశీలించారు. ఈ సందర్భంగా పాత భవనాలకు సంబంధించి వాటి విలువను డిఇ లెక్కించారు. రీచ్2 పనుల్లో పెండింగ్ ఉన్న భవనాల తొలగింపుకు సంబంధించి భవన యజమానులతో చర్చించినట్లు కడ సభ్యుడు రాజ్‌కుమార్ తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కుప్పంలో మహానాడు గ్రాండ్ సక్సెస్

**– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

కుప్పం, మే 29 ప్రభాతవార్త :



సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆదేశాలతో కుప్పంలో జరిగిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఉన్న 12 క్లస్టర్లకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో జరిగిన మహానాడుకు దాదాపు 22వేలమంది దాకా హాజరై కార్యక్రమంను విజయవంతం చేశారన్నారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారన్నారు. మహానాడును జయప్రదం చేసిన కెఎస్‌ఎస్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, నేతలు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహానాడు కార్యక్రమంలో హైబ్రిడ్ విధానంలో జరిగినా రికార్డు సృష్టించిందన్నారు. రాష్ట్రస్థాయిలో 16లక్షలకు పైబడి కార్యకర్తలు హాజరుకావడం గర్వకారణ మన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కొత్త ఆలోచనలతో చేసిన మహానాడు గ్రాండ్ సక్సెస్ కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## కుప్పంలో ఉరుములతో కూడిన వర్షం

కుప్పం, మే 29 ప్రభాతవార్త:

కుప్పం పట్టణం, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ ఉరుములతో కూడిన వర్షం కురిసింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో అక్కడక్కడా రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటలు కొంత మేర దెబ్బతిన్నాయి. పలుచోట్ల మామిడి కాయలు తోటల్లో నేలరాలాయి.

## ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

చిత్తూరురూరల్, మే 29 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్‌లో శుక్రవారం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ డిఈ రమణ, డిప్యూటీ తహసిల్దారు ఇబ్రహీం, తెదేపా నాయకులు సురేంద్రకుమార్, నగర అధ్యక్షుడు నరేష్‌లు ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకొన్నారు. అనంతరం అందిన 24 అర్జీలను పరిష్కార నిమిత్తం సంబంధితశాఖలకు పంపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీధర్, ట్రాన్స్‌కో ఏడి ప్రసాద్, ఇతర అధికారులు, తెదేపా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హైరిస్క్ గర్భవతులపై ప్రత్యేక దృష్టి

**–జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

చిత్తూరు, మే 29 ప్రభాతవార్త:




హైరిస్క్ గర్భవతుల చికిత్సకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో మాతా శిశు మరణాలపై టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. అలాగే హై రిస్క్ గర్భవతులను సకాలంలో గుర్తించి వారిని స్త్రీ వ్యాధి నిపుణుల వద్ద చూపించాలన్నారు. ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాలన్నారు. గర్భవతి అయినప్పటి నుండి ప్రతి గర్భవతిని సాధారణ కాన్పు కోసం సిద్ధం చేయాలన్నారు. గర్భస్థ సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటే శిశు మరణాలను కట్టడి చేయవచ్చునన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పద్మాంజలి దేవి, ఎం సిహెచ్ నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రాధా, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ అనూష, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, మోహన్ బాబు, వివిధ పి.హెచ్.సిల డాక్టర్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు వాసికి ఎఎస్పీగా పదోన్నతి

పలమనేరు, మే 29 ప్రభాతవార్త:



పలమనేరుకు చెందిన కెవి మహేష్‌కు ఎఎస్పీగా పదోన్నతి లభించింది. హిందూపురం డిఎస్పీగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఈయన (2016 గ్రూప్ వన్‌బ్యాచ్) అదనపు సూరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా పదోన్నతి పొందారు. ఇది వరకు కర్నూలు, నరసారావుపేట, గుంటూరులో డిఎస్పీగా పనిచేశారు. పదోన్నతిపై అదనపు సూపరిండెంట్‌గా హిందూ పురంలోనే నియమితులయ్యారు. విధి నిర్వహణలో భాగంగా జిల్లా రాష్ట్ర స్థాయిలో పలుమార్లు ఉత్తమ సేవా ప్రశంశా పత్రాలు అందుకున్నారు. అనేక జఠిలమైన కేసులు ఛేదించి ఉన్నతాధికారుల ప్రశంశలు పొందారు. వీరి తల్లి విద్యారమ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనూ గంగవరం ఎంపిడిఓగా, నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ సిఇఓగా పనిచేశారు. పదోన్నతిపై ప్రస్తుతం శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ అదనపు ట్రైనింగ్ సెంటర్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. కెవి మహేష్‌ను పలమనేరు రచయితల సంఘం, సాహిత్య సాంస్కృతిక సమితి, ప్రకృతి సంస్థ, ఎంఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యనిర్వహకులు, అభినందించారు.

## పిడుగుపాటుతో ఆవు మృతి



రామకుప్పం, మే 29 ప్రభాతవార్త

రామకుప్పం శివార్లలో వ్యవసాయ పొలాల వద్ద మేత మేస్తున్న ఓ ఆవు పిడుగుపాటుకు గురై మృతి చెందినటు స్థానికులు తెలిపారు. ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగుపడడంతో ఆవు మృతి చెందిందన్నారు. సుమారు 85వేల నష్టం కలిగిందని రైతు పేర్కొన్నాడు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరాడు.

# నేడు రేపు తగ్గనున్న ఉష్ణోగ్రతలు

**-పలు జిల్లాల్లో భారీ వర్షాలు**

పలమనేరు రూరల్,మే 29 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నప్పటికీ ఎండలు మాత్రం తగ్గడం లేదు. భానుడి ప్రతాపం తగ్గకపోవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇకపోతే శనివారం కూడా ఏపీలోని పలు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాల్లో కదలికలు ప్రారంభమయ్యాయని, బంగాళాఖాతంలో ఇవి పైకి కదిలేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. దీని ప్రభావంతో వర్షాలు కూడా కురిసే అవకాశం ఉంది అని ఐఎండీ పేర్కొంది.

**మూడు రోజులపాటు దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు:**

తెలుగు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయి. ఒకవైపు వర్షాలు కురుస్తున్నప్పటికీ ఎండలు ఏమాత్రం తగ్గడం లేదు. శుక్ర, శని వారాల్లో ఏపీలోని పలు జిల్లాల్లలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. అయినప్పటికీ ఎండలు మాత్రం తగ్గలేదు. అటు వరుణుడు ఇటు సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపిస్తున్నాడు. ఇకపోతే రాబోయే మూడు రోజులపాటు ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. ఈ మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురిసే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు అవకాశం ఉంది. ఇది ఇలా ఉంటే రుతుపవనాల ఆగమనానికి వాతావరణం అనుకూలంగా ఉందని తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. జూన్ మొదటి వారంలో కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం పేర్కొంది.

**నైరుతి రుతుపవనాల ప్రభావం:**

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు లక్షద్వీప్ ప్రాంతానికి చేరుకున్నాయి. జూన్ 3 లేదా 4 తేదీల్లో ఇవి కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉంది. అనంతరం క్రమంగా విస్తరిస్తూ జూన్ 5 నుంచి 10వ తేదీ మధ్య తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిది. ఈ రుతుపవనాల వల్ల వచ్చే మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రుతుపవనాల వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## ప్రభుత్వ విధులు సక్రమంగా నిర్వహించాలి

వి.కోట, మే 29 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధి నిర్వహణలో కేశవమూర్తి సేవలు అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షులు బిఆర్ రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని చింతమాకునపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కేశవ మూర్తి వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని వి.కోటలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సేవలను సమావేశానికి విచ్చేసిన వక్తలు కొనియాడారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తిచేసి సక్రమంగా విధులు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన కేశవమూర్తి సేవలను ఎంపీడీవో వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కేశవమూర్తిని ఘనంగా సన్మానించారు.

## చంద్రబాబుతోనే... రోడ్లకు మహర్దశ

శాంతిపురం, మే 29 ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే గ్రామీణ ప్రాంతాల రోడ్ల కు మహర్దశ వచ్చిందని రాళ్ల బూదు గూరు తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. శుక్రవారం 55 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. రాళ్లబూదుగూరు నుండి శెట్టిగాని కురుబూరు మీదుగా గొల్లపల్లి వరకు ఈ రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఆర్‌ఎస్ మణి, కుమార్, నాగరాజు, జయరాజ్, మురళి పాల్గొన్నారు .

## వర్మీ కంపోస్ట్ ఎరువుల విక్రయం

శాంతిపురం, మే 29 ప్రభాతవార్త:



శాంతిపురం మండలం కెనమాకు లపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం వర్మీ కంపోస్ట్ ఎరువుల ను రైతులకు విక్రయించారు. కేజీ రూ10 చొప్పున 1000 కేజీలు రైతులు కొనుగోలు చేశారు. రైతులకు వర్మీ కంపోస్ట్ ఎరువులు కావాలంటే అందుబాటులో ఉన్నాయని ఎంపిడి ఓఎపిఆర్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో రవి నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శిస్వాతి, నేతలుకేదార్‌నాథ్, రాజు, రాజారెడ్డి, రమేష్, కోదండయ్య, హేమాద్రి నాయుడు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం : గౌనివారి

శాంతిపురం, మే 29 ప్రభాతవార్త:



రాష్ట్రమంతా పండుగ వాతావరణంలో అంగ రంగ వైభవంగా రెండు రోజులపాటు తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం కొనసాగిందని మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మహానాడు వేదికపై నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు చేసిన ప్రసంగం టిడిపి క్యాడర్‌కు, ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. స్త్రీ శక్తి, కార్యకర్తే అధినేత అనే నినాదాలు ప్రస్ఫుటించేలా మహానాడు జరిగిందన్నారు. రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమన్నారు. మహానాడు హైబ్రిడ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లతో పాటు 12దేశాల నుంచి కార్యకర్తలు నేతలు హాజర య్యారన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,875 డిజిటల్ క్లస్టర్ల ద్వారా సుమారు 24.5 లక్షల మంది కార్యకర్తలు, నాయకులు ఈ పండుగలో ప్రత్యక్షంగా భాగస్వాములయ్యారన్నారు. రెండు రోజుల మహానాడుని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కిషోరి వికాస్ కార్యక్రమం

శాంతిపురం,మే 29 ప్రభాతవార్త:

శాంతిపురం మండలం కరేగానూరు గ్రామ పరిధిలో ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో 11-18 సంవత్సరంలోపు కిశోర బాలికల గ్రూప్‌కు మరియు కిశోర బాలుర యువ గ్రూప్ కు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిమియాపై అవగాహన, జీవన నైపుణ్యాల పెంపుదల, బాల్య వివాహాలు చేసుకొంటే జరిగే అనర్థాలు మరియు పోక్సో చట్టం గురించి సూపర్ వైజర్ సుజాత వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లు సుగుణ ద్రాక్షాయిని సుజాత, అంగన్ వాడీ కార్యకర్తలు, ఎఎన్ ఎమ్, ఆశ కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి, కిశోరి బాలికలు ,బాలురు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే గురజాల

చిత్తూరురూరల్, మే 29 ప్రభాతవార్త:





తమిళనాడు రాష్ట్రం షోళింగర్ పట్టణం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యోగా నరసింహస్వామి ఆలయానికి విచ్చేసిన తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారాలోకేష్‌కు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్ మర్యాద పూర్వకంగా కలసి సాదర స్వాగతం పలికారు. సహచర ఎమ్మెల్యేలు పులివర్తినాని, మురళి మోహన్ ఇతర తెదేపా నాయకులతో కలసి స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద పలు అంశాలపై మంత్రి లోకేష్‌తో చర్చించి, ఆత్మీయ ఆలింగనంతో వీడ్కోలు పలికారు.

# తిరుపతి డివిజన్

## ఆరోగ్య ప్రదాయిని సంజీవని ప్రాజెక్టు

– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్

కుప్పం, మే 29 ప్రభాతవార్త:




సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టు పేద ప్రజల ఆరోగ్య ప్రదాయిని అని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గరిగచీనేపల్లిలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాజెక్టులో ప్రజల ఆరోగ్య వివరాలు డిజిటల్ రూపంలో భద్రపరచడంతో పాటు అత్యవసర వేళల్లో వారికి నిపుణులైన వైద్యులచే చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు అన్ని పిహెచ్‌సి కేంద్రాల్లోను ఈ ప్రాజెక్టు అమలులో ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు డీలర్ వెంకటేష్, చంద్రయ్య, నరసింహులు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్లు పారదర్శకంగా పంపిణీ చేయాలి

రామకుప్పం, మే 29 ప్రభాతవార్త:



ప్రభుత్వం లబ్దిదారులకు అందిస్తున్న పెన్షన్లను పారదర్శకంగా పంపిణీ చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని టిడిపి మండల అధ్యక్షుడు, జిల్లా నేత పత్ర నారాయణ కోరారు. స్థానిక మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అర్హులైన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. ప్రతినెల 1న లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందేలా చూడాలన్నారు. ఇందుకు స్థానిక నేతల సహకారం తీసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో నేతలు, అధికారులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే టిడిపి కార్యాలయం, అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ ఈశ్వరయ్య, నేతలు గుర్రప్ప, వెంకటరామగౌడు, నరసింహులు, రామూర్తి, శ్రీనివాసులురెడ్డి, నాగభూషణం, రఘు, చంద్రశేఖర్‌రెడ్డి, సతీష్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## వేగంగా వడ్డివానికుంట చెరువు పనులు

శాంతిపురం, మే 29 ప్రభాతవార్త:



మండలంలోని గుండిశెట్టిపల్లి సమీపంలోని వడ్డివానికుంట చెరువు కట్ట మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కట్ట వెడల్పు చేయడంతో పాటు బలోపేతం చేసే పనులు స్వర్ణకుప్పం కార్యక్రమంలో భాగంగా చేస్తున్నారు. 19లక్షల వ్యయంతో ఈ పనులు జరుగుతు న్నాయి. ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి కావస్తున్నాయి. శుక్రవారం యూనిట్ ఇన్‌చార్జ్ బాలు, పంచాయతీ మహిళా అధ్యక్షురాలు వేదశ్రీ, భాస్కర్ పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

## గ్రామాల స్వచ్ఛతకే ఆపరేషన్ క్లీన్‌స్వీప్

– కమీషనర్ శ్రీనివాసరావు

కుప్పం, మే 29 ప్రభాతవార్త :



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామాలు, పట్టణాల స్వచ్ఛతకే ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధి లక్ష్మీపురం గ్రామంలో కమీషనర్ పారిశుద్ధ్య పనులు చేయించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు రోడ్లపై, ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయరాదన్నారు. మున్సిపల్ ఇ –ఆటోలకు చెత్తను అందించాలని కోరారు. తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు స్వచ్ఛతలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకుడు లోకేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై దండయాత్ర 2.0 విజయవంతం

–రేణిగుంట డిఎస్పి వై.శ్రీనివాసరావు




*రైల్వేకోడూరు రూరల్, మే 29ప్రభాతవార్త :* రైల్వేకోడూరు పట్టణంలోని మైసూరువారిపల్లి పంచాయతీ మామిడి కాయల మండీ వద్ద రేణిగుంట డిఎస్పి వై.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రగ్స్ పై దండయాత్ర 2.0 కార్యక్రమం విజయవంతం అయినట్లు రేణిగుంట డిఎస్పి వై.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్త ఆదేశాల మేరకు తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు సూచనలతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా మంగంపేటలోని త్రివేణి కంపెనీ వద్ద పరీక్ష చేద్దాం మత్తును వదిలిద్దాం అనే కార్యక్రమం ద్వారా సంబంధిత కార్మికులకు పలు పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో దాదాపు 150 మందికి పైగా గంజాయి గుర్తింపు పరీక్షలను నిర్వహించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఎవరైనా మాదకద్రవ్యాలను ప్రోత్సహించిన, సేవించిన అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీస్ శాఖతో కలిసి వస్తే సమాజాన్ని సురక్షితంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతామని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జ్ఞానేశ్వర్, రైల్వే కోడూరు సిఐ లు చంద్రశేఖర్, శ్రీనివాసులు, రైల్వేకోడూరు ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి : ఎంపీపీ

విజయపురం, మే 29 ప్రభాతవార్త:

మండలంలోని ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించాలని ఎంపీపీ లక్ష్మిపతిరాజు అధికారులకు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలన్నారు. మండలంలో శాఖల వారిగా అధికారులతో సమీక్ష జరిగినప్పుడు పలువురు సభ్యులు మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి నివేదికలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రధానంగా వెలుగు, వ్యవసాయం, పశు సంవర్థక శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై ప్రజాప్రతినిధులకు తప్పక తెలియజేయాలని తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని అధికారుల దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. తహసీల్దార్ కిరణ్ మాట్లాడుతూ మండలంలో పలు రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే జరుగుతోందని రైతులంతా అధికారులకు సహకరించి ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి, నగరి ఏఎంసీ చైర్మన్ రాజమ్మ, తహసీల్దార్ కిరణ్, కోసలనగరం సింగిల్‌విండో అధ్యక్షుడు బాబు యాదవ్, పలువురు అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శానంబట్లలో... రెవెన్యూ సమస్యల పరిష్కారం

–ఒక నెల ఒక గ్రామం నాలుగు విడత సందర్శన




చంద్రగిరి, మే 29 ప్రభాతవార్త:

రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్ దుద్దెల అమరేశ్వరీ శానంబట్లలో పరిష్కార చర్యలు చేపట్టారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఒక నెల ఒక గ్రామం నాలుగు విడతలు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 4వ దఫా ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఓఆర్, వెబ్ ల్యాండ్, సరిహద్దు వివాదాలు, దారి సమస్యలు, సదాబైనామా, నోషనల్ ఖాతాలు, సర్వేనంబర్ల అనుసంధాన లోపాలను సవరించడం, కుటుంబ సభ్యుల నడుమ వివాదాలను పరిష్కరించడం కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి గత 3 సమావేశాలలో వచ్చిన 7అర్జీల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వచ్చిన మరో 7సమస్యలను పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, విలేజ్ సర్వేయర్ నాగార్జున, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసిరెడ్డి, ధర్మయ్యగారి దేవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రత్యేక బృందం

–తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పరిశీలన

చంద్రగిరి, మే 29 ప్రభాతవార్త:



ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ బిసిఎల్ హౌసింగ్ స్కీమ్ పరిశీలనకు శుక్రవారం కేంద్ర ప్రత్యేక బృందం సభ్యులు తొండవాడ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పరిశీలించారు. భారత గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, ఐఐటి ఖరగ్‌పూర్ ఆర్కిటెక్చర్, రీజినల్ ప్లానింగ్ విభాగం నుండి ప్రొఫెసర్ సుమనా గుప్తా. దేబో స్మిత గోష్, భిక్రమ్ ఖాన్ ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా హౌసింగ్ పిడి గోపాల్ నాయక్ తెలిపారు. పట్టణ ప్రజల అవసరాలను తీర్చడంలో పిఎంఏఓ–యు ఏవిధంగా ఉపయోగ పడుతున్నదనే విషయమై మూడు రోజుల జిల్లా పర్యటనకు కేంద్ర బృందం రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొండవాడ కాలనీలో పిఎంఏవై–యు పథకం ద్వారా జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారని అన్నారు. ఆ మేరకు లబ్దిదారుల వివరాలను సేకరించి భారత గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈలు శ్రీరాములు రెడ్డి, శేషగిరి, డిఈఈలు రమణయ్య, పిఎంఏవై హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, మహమ్మద్ అనిఫ్, సరస్వతి, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పన్నూరులో బడి పిలుస్తోంది

విజయపురం, మే 29 ప్రభాతవార్త:



కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దిందని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాధికారి వారిప్రసాద్ వర్మ పేర్కొన్నారు. మండలంలోని పన్నూరు పంచాయతీ పరిధిలో గ్రామాల్లో శుక్రవారం బడి పిలుస్తోంది కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వబడిలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఉచిత భోజన వసతి, యూనిఫాంతో పాటు ఆట పాటలు, అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం పన్నూరు ఉన్నత పాఠశాలను హైస్కూలు ప్లస్ చేయడం జరిగిందని గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూలు పన్నూరు ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు సుదర్శన్, శివన్, భాస్కర్, ప్రకాష్, తులసిరామ్, సీఆర్పీ హేమలత పలువురు పాల్గొన్నారు.

## పాత ఓట్ల తొలగింపు...కొత్త ఓట్లు చేర్పుపై సమీక్ష

రైల్వేకోడూరు రూరల్, మే 29ప్రభాతవార్త :



రైల్వే కోడూరు పట్టణంలో వైసిపి పార్టీ ఆధ్వర్యంలో పాత ఓట్లు తొలగింపు కొత్త ఓట్లు చేర్పుపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లా మాజీ మేయర్ సురేష్ బాబు, రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా పరిశీలకులు నరసింహారెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ సహదేవరెడ్డి, కొండూరు అజయ్ రెడ్డిలా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని రైల్వేకోడూరు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానన్న ఎన్నికల ఓట్ల చేర్పులు మార్పులపై బాధ్యతగా పనిచేయాలని వారు సూచించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బాధ్యతాయుతంగా, ఓటర్ల మార్పుల చేర్పులపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంజం వేణుగోపాల్‌రెడ్డి, సాయికిషోర్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఓబులవారిపల్లి బీసీ నాయకులు సిడి నాగేంద్ర, ముస్తాక్, జడ్పీటీసీలు పాలెం కోట రత్నమ్మ, దార్ల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయానికి మాజీ చైర్మన్ విరాళం

తిరుపతి,మే 29ప్రభాతవార్త:



తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర తరువాత మూడవ శుక్ర వారం చెరుకుల అలం కరణ తో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి తాతయ్యగుంట ఆలయ మాజీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ అమ్మవారికి 50 వేల రూపాయలు నగదు ఆలయ ఈఓ జయ కుమార్‌కు అందజేశారు. తాతయ్యగుంట గంగమ్మచెరుకుల అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకుని వారి కృపాకటాచాలకు పాత్రులు కావాలని కోరుకున్నారు.

## మహిళా సాధికారత ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

–ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, మే 29 ప్రభాతవార్త:



మహిళ సాధికారతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ సాధనకు కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు. 39వ డివిజన్ లోని చెన్నారెడ్డి కాలనీలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా స్వశక్తి భవనాన్ని, 40,41 వార్డులో సుమారు 18 లక్షలతో నిర్మించిన మస్టర్ రూమ్ ను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదాదేవి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనకు మెప్మా ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. మహిళా స్వశక్తి భవనాల ద్వారా డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి మహిళా సాధికారత కల్పనకు ప్రభుత్వం పెద్దపీత వేస్తోందని ఆయన చెప్పారు. మహిళల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందిం చేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన తెలిపారు. ఇంటికొక మహిళా పారిశ్రామిక వేత్తను తయారు చేసే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతి రోజు నగరాన్ని ఎంతో సుందరంగా ఉంచేందుకు కష్టిస్తున్న పారిశుధ్య కార్మికులు సేదతీరెందుకు మస్టర్ గది ఏర్పాటు చేశామని తెలిపారు. వారికి సంబందించిన పనిముట్లు ఉంచుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేయకుండా...

ప్రజల్లో అవగాహన కల్పించండి

–కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి...

తిరుపతి, మే 29 ప్రభాతవార్త:




నగరంలో రోడ్లపైన, కూడళ్ళలో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ప్రగతి నగర్, ఉపాధ్యాయ నగర్, తిమ్మినాయుడుపాలెం, ఎన్జీవోస్ కాలనీ, జూ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. నగరంలోని రోడ్లపక్కన, కాలువల్లో, కూడళ్ళలో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. కాలువల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఇంజినీరింగ్ అధికారులు జేసిబి ల ద్వారా చెత్త, మట్టి ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. శ్రీవారి సన్నిధి దగ్గర రోడ్డు పై పొంగుతున్న మురుగునీటిని చూసి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. పార్కుల్లో ఎక్కడ చెత్త వేయకూడదని, పార్క్ చుట్టూ ఉన్న చెత్తను, రోడ్డు ఇరువైపుల ఉన్న కలుపు మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయ నగర్ పెద్ద డ్రైనేజ్ కాలువలో చెత్త తొలగించి, తిరిగి ఎవ్వరూ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## సంప్రదాయాలు గ్రామీణ సంస్కృతిని, సామాజిక ఐక్యతను నిదర్శనం

–శ్రీ ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామివారి వార్షికోత్సవాల్లో... తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

కేవీబీపురం, మే 29 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం శ్రీనివాసపురం(మారపరెడ్డి కండ్రిగ) గ్రామంలో జరుగుతున్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి, సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌లతో కలసి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎంపీకి, సమన్వకర్తలకు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. వారు ఆలయానికి చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక సంప్రదాయాలు గ్రామీణ సంస్కృతిని, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు, యువత మహిళలతో వారు ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కేవీబీ పురం మండలంలో పదో తరగతిపరీక్షల్లో ర్యాంకు సాధించిన దీక్షిత తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాసులు, వి.సరస్వతి, రమేష్, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గౌనిపురం రాముడు వర్మ, కేవీబీ పురం మనీ, మాజీ సర్పంచ్ రాజేంద్ర, చక్రపాణి, వేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీసీల జనాభా లెక్కలను సేకరించడంలో నిర్లక్ష్యం

**-జాతీయ బిసి సంఘం సమావేశం**



సూళ్లూరుపేట, మే 29 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జనాభా పూర్తి స్థాయిలో గణన చేయడంలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం తీవ్ర స్థాయిలో ఖండించారు. ఈ విషయంపై ఆయన తన ఆవేదనను, ఆగ్రహాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు. నాయుడుపేట పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం జాతీయ బీసీ సంక్షేమ సంఘ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, తమ డిమాండ్లను గట్టిగా వినిపించారు. ఈ సమావేశంలో బీసీల సమస్యలు, ప్రభుత్వాల నిర్లక్ష్యంపై విస్తృతంగా చర్చించారు. షణ్ముగం మాట్లాడుతూ భారతదేశంలో కాశీ నుంచి కన్యాకుమారి వరకు, అంటే దేశవ్యాప్తంగా బీసీ వర్గాల జనాభా 62 శాతంపైగా ఉందని స్పష్టం చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, వారికి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తగిన గుర్తింపు, మద్దతు లభించడం లేదని, ప్రభుత్వాలు వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా బీసీలకు సంబంధించిన జనాభా లెక్కలను సేకరించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తుందో తమకు అర్థం కావడం లేదని అన్నారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే బీసీలను వాడుకుంటున్నారని, కానీ వారి నిజమైన అభివృద్ధికి మాత్రం ఆటంకాలు సృష్టిస్తున్నారని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ఈ కీలకమైన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, జాతీయ కార్యదర్శి కైతేపల్లి శ్రీనివాసులు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ యడపల్లి వెంకటేశ్వర్లు, తిరుపతి జిల్లా మహిళా అధ్యక్షురాలు జంబుగోళం రేవితి, రాష్ట్ర కార్యదర్శి బడికాల శ్రీనివాసులు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆదేరు సురేష్, అలాగే బీసీ సంక్షేమ సంఘ నాయకులు చందు, సుజాత, పి. లక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు: తహసిల్దార్



బాలయపల్లి, మే 29 ప్రభాతవార్త: పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తహసిల్దార్ పి.శిరీష తెలిపారు. పట్టణంలోనే పెరీయవరం ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నాయని వాటిని తెలుసుకోవాలని తెలిపారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈ భూపతి బాబు, ఆర్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమం



బాలయపల్లి, మే 29 ప్రభాతవార్త: గ్రామాల్లో సమస్యలు లేకుండా పరిష్కారం కోసమే ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహి స్తున్నట్లు తహసిల్దార్ పి. శిరీష తెలిపారు. మండలంలోని సిద్దవరం గ్రామంలో నాలుగో విడత ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్నీ గ్రామాలలో ఫిర్యాదు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దు టకు ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులు చెప్పిన పలు సమస్యలను అక్కడికి పరిష్కరించారు. సమావేశంలో ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, అరె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ చోరీ

తడ, మే 29 ప్రభాతవార్త : తడ బిగ్ స్టే వద్ద మోటార్ బైక్ చోరీకి గురైంది నాయుడుపేటకి చెందిన బత్తుల సన్నీ తన సోదరి పనిచేసే బిగ్ స్టే వచ్చి బయట పార్క్ చేసి ఆ రాత్రి అక్కడే పడుకున్నాడు శుక్రవారం ఉదయం లేచి చూసేసరికి బైకు చోరీకి గురైంది సన్నీ తడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు..

## వ్యక్తిపై దాడి!

తడ, మే 29 ప్రభాతవార్త : తడ మండలం కారిజాత గ్రామానికి చెందిన రామయ్యకు కాదలూరు గ్రామానికి చెందిన పవన్ చంద్ర, పులిందర్, ముత్తు, సన్నీ అనే నలుగురు వ్యక్తులకు సూళ్లూరుపేట లోని ఒక వైన్ షాప్ వద్ద కొద్ది రోజుల క్రితం గొడవ జరిగింది. దానిని మనసులో పెట్టుకొని గురువారం ఉదయం మాంబట్టు అపాచీ పరిశ్రమ వద్దకు వచ్చిన రామయ్య పై నలుగురు వ్యక్తులు దాడి చేశారు. రామయ్య తడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.

## వేసవి సెలవుల్లో శిక్షణ కార్యక్రమం



తడ, మే 29 ప్రభాతవార్త : సూళ్లూరుపేట స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో ప్రతి శుక్రవారం మంగళవారం అంగన్వాడీ కేంద్రాల్లో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శుక్రవారం కారిజాత అంగన్వాడి కేంద్రంనందు అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ నారాయణమ్మ 11 సంవత్సరాల నుండి 18సంవత్సరాలలోపు బాల బాలికలకు నైపుణ్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం, మహిళ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఉష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధే ... టిడిపి లక్ష్యం

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్**



తిరుపతి హెల్త్, మే 29 ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధే టిడిపి లక్ష్యమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల నుండి ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున మహానాడు నిర్వహిస్తున్నామని, కరోనా విపత్తు సమయంలో కూడా మహానాడు ను జూమ్ యాప్ ద్వారా నిర్వహించామన్నారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇందున పొదుపు చేయాలని ఉద్దేశంతో, 10875 క్లస్టర్ల కు సంబంధించి వాళ్ల వాళ్ల ముఖ్య నాయకులతో 27,28 తేదీలలో మహానాడును ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా ఘనంగా నిర్వహించామని, భారీ ఎత్తున సక్సెస్ అయిందని తెలిపారు. మహానాడు ఎప్పుడు నిర్వహించిన ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, వారి కోరిక అనుగుణంగా తీర్మానాలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ మహానాడు నూతనంగా టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ఆధ్వర్యంలో జరగడం ప్రాధాన్యతను సంతరించుకున్నదని పేర్కొన్నారు. 17లక్షలపైన కార్యకర్తలు నాయకులు క్లస్టర్ల సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, ఆస్తిలో సమాన హక్కును కల్పించాలని, ఇప్పుడు నారా లోకేష్ పార్లమెంటు,అసెంబ్లీ, స్థానాలకు మహిళలకు భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టిడిపి 33 శాతం మహిళా రిజర్వేషన్ ఇచ్చేందుకు కృషి చేస్తున్నదని మహానాడు వేదికగా తీర్మానం చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వ్యవస్థలను నాశనం చేశారని, నీ వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా లూటీ చేసి, దోపిడీ రాజ్యంలో వాళ్ళ జేబులు నింపుకున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారని అన్నారు. కోటమీ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ బిల్లులు పెంచబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని మహా వేదికగా మా నాయకులు చెప్పారన్నారు. బీసీ నాయకుల అందరితో సమావేశమై, చర్చించి, ఆదరణ త్రీ కింద అందరికీ పథకాలు అందేలా చేస్తామని తెలిపారు. సభ్యత్వం ఉన్న టిడిపి కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కోసం 160 కోట్ల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని మహానాడు సందర్భంగా తెలిపారు అన్నారు. ఆంధ్రప్రదేశ్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 23 నెలలలో సాధించామన్నారు. 23 లక్షల ఉద్యోగాల రోకల్పన చేసి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో డీఎస్సీ ని నిర్వహిస్తున్నామని టిడిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ తెలిపారు అన్నారు. రాజారెడ్డి కుటుంబ పాలనలో ఎవరైతే నష్టపోయిన బాధితులు వాళ్ల బాధలు చెప్పుకుంటున్నారని, వాళ్లు చేసినా అరాచకాలు ప్రజలకు తెలియజేస్తున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమ అనుగుణంగానే పథకాలు రూపొందు తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోకేష్, ఈ నాయకులు కృషి చేస్తున్నారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్సీపీ ఆందోళన

**-సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్**




తిరుపతి విద్య,మే 29 ప్రభాతవార్త: రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ-2025 నియామకాలలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిలో ఆందోళన చేపట్టారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీ ప్రధాన గేటు వద్ద వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఒక్కో డీఎస్సీ ఉద్యోగాన్ని రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. అర్హత, మెరిట్, రిజర్వేషన్ నిబంధనలను పక్కనబెట్టి అనుకూల వ్యక్తులకు ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఓపెన్ కేటగిరీలో ఎంపిక కావాల్సిన ప్రతిభావంతులను రిజర్వేషన్కే పరిమితం చేసి వందలాది పోస్టులను విక్రయించారని ఆరోపించారు. ఉద్యోగాల కోసం కష్టపడి చదివిన పేద విద్యార్థుల ఆశలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాల్లో పారదర్శకత ఉంటే వెంటనే సీబీఐ విచారణకు ప్రభుత్వం అంగీకరించాలని భూమన కరుణాకర్ రెడ్డి సవాల్ విసిరారు. స్పోర్ట్స్ కోటాలో కూడా భారీ అక్రమాలు జరిగాయని, కోటాలో లేని క్రీడలను చేర్చి అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నేత చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, డీఎస్సీ పోస్టులను మార్కెట్లో కూరగాయల్లా అమ్మేశారని ఆరోపించారు. కట్ఆఫ్ మార్కులు ఎలా నిర్ణయించారో, రిజర్వేషన్లు ఎలా అమలు చేశారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా విద్యార్థులను మోసం చేయడం తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని, నిజమైన అర్హత కలిగిన డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నేతలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొజ్జల ఇంట... సినీ నటుడు నితిన్



శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త: ప్రముఖ సనీ నటుడు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్ంరెడ్డి స్నేహితుడు నితిన్ శుక్రవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినారు. ఆయనకు ఎంఎల్ఏ సుధీర్రెడ్డి వారి కుటుంబం స్వాగతం పలికారు. మహాశివరాత్రి సందర్భంగా వాయులింగేశ్వరుని దర్శించుకోవవాలని పలు మార్లు ఎంఎల్ఏ సుధీర్రెడ్డి ఆహ్వానించారు. అయితే అప్పటిలో వీలు కాలేదు. శుక్రవారం ఆయన వ్యక్తిగతంగా ఊరందూరుకు వచ్చారు. ఆయనకు సుధీర్రెడ్డితో పాటు వారి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు స్వాగతం పలికారు. నితిన్ ఎంఎల్ఏ ఇంటిలో ఆతిథ్యం స్వీకరించారు.

## సోలార్ విద్యుత్తుకు మరింత ప్రోత్సాహం



తిరుపతి,మే 29ప్రభాతవార్త: సోలార్ విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించేందుకు వీలుగా ఎస్సీ,ఎస్టీయేతర విద్యుత్ వినియోగదారుల గృహాలపై కూడా సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీడిసిఎల్సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఇందులో భాగంగానే సంస్థ పరిధిలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువుగా వున్న బిసిల గృహాలపై కూడా రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాం. అంతేకాకుండా సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లు జీవితకాలం సురక్షి తంగా, సమర్థవంతంగా, నమ్మకంగా పనిచేసేందుకు వీలుగా రూఫ్ టాప్ సిస్టమ్స్ ను అమర్చే సందర్భంలో నాణ్యత, సాంకేతిక, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. అలాగే సోలార్ సిస్టమ్స్ నిర్వహణపై వినియోగదారులకు మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎస్పీడిసిఎల్ సిఎండి శివశంకర్లోతేటి తెలిపారు.

## ఎస్వీసీఈలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

**-2,769 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రదానం**



తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త : శ్రీ వెంకటే శ్వర కాలేజీ ఆఫ్ ఇంజ నీరింగ్లో శుక్రవారం గ్రాడ్యు యేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. స్థానిక కరకంబాడి రోడ్డులోని కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూజీ, పీజీ కోర్సులకు చెందిన సుమారు 2,769 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. 2026 విద్యా సంవత్సరంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేశారు. కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ఎ. ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుదర్శనరావు హాజరై పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి పట్టాలు సాధించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు, కళాశాలల పేరు ప్రతిష్ఠలను మరింత ఇనుమడింపజేసేలా ఉన్నత స్థానాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరరెడ్డి, కన్వీనర్ డాక్టర్ తారకేశ్వర్, డాక్టర్ వి. మధురిమ, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కళాశాల ప్రాంగణం సందడిగా మారింది.

## జులై నాటికి టిటిడి సొంత నెయ్యి తయారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:**



తిరుపతిలోని టిటిడి ఎస్వీ గోశాలలో నిర్మాణంలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులు రానున్న జులైకి పూర్తికానున్నాయి. ఈ పనులు పూర్తయితే టిటిడినే సొంతంగా నెయ్యితయారీకి సిద్ధంకానుంది. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులను,చివరి దశలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం పెండింగ్ పనులు జూలై నెలాఖరు నాటికి పూర్తి కానున్నాయి. ఎస్వీ గోశాలలో రోజుకు సుమారు 2 వేల లీటర్ల పాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఎస్వీ గోశాల నుండి సేకరించే పాలను వినియోగించి స్వామివారి కైంకర్యాలు, సేవల కోసం పాలు, పెరుగు, నెయ్యి తదితర ఉత్పత్తులను టిటిడి స్వయంగా తయారు చేసేలా చర్యలు చేపడుతున్నారు. నెయ్యి తయారీ ప్లాంట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. వెంటనే ట్రయల్ రన్ నిర్వహించి మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మజ్జిగ, వెన్న తయారీ అనంతరం వెన్న నుండి నెయ్యి ఉత్పత్తి చేసే ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తిరుమలేశుని ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు వినియోగించే నెయ్యిని ఎస్వీ గోశాల నుండే సరఫరా చేసేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ యూనిట్ ద్వారా రోజుకు 2 వేల లీటర్ల పాల నుండి సుమారు 80 కిలోల నెయ్యి తయారు చేసే అవకాశం ఉంది. దశలవారీగా యూనిట్ సామర్థ్యాన్ని 10 వేల లీటర్ల వరకు పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు

# సూళ్ళూరుపేట డివిజన్

## అందరి సహాయ సహకారాలతో... మహానాడు విజయవంతం

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



బాలయపల్లి, మే 29 ప్రభాతవార్త: అందరి సహాయ సహకారాలతో మహానాడు విజయవంతంగా జరిగిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక వార్షిక పండుగ మహానాడు-2026 రెండు రోజుల పాటు వెంకటగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి క్లస్టర్లోనూ ఒక జాతరలా, అపూర్వ వైభవంతో దిగ్విజయంగా మోసిందన్నారు. కేవలం సభా ప్రాంగణాలకే పరిమితం కాకుండా అధునాతన సాంకేతికతతో ఆన్లైన్ ద్వారా ప్రతి ఒక్కరినీ అనుసంధానిస్తూ మనం నిర్వహించిన ఈ హైబ్రిడ్ మహానాడు సరికొత్త చరిత్రను సృష్టించినట్లు తెలిపారు. వర్చువల్ వేదికల ద్వారా ప్రతి గ్రామం, ప్రతి వార్డు నుండి, ప్రతి ఇంటా పసుపు జెండా రెపరెపలాడింది అన్నారు. ఈ రెండు రోజుల పాటు ఎండను సైతం లెక్కచేయకుండా, అహర్నిశలు శ్రమించి, ప్రతి క్లస్టర్ పరిధిలోనూ వసతులను ఫోన్ల ద్వారా పర్యవేక్షిస్తూ ఈ ఉత్సవాలను ఇంతటి ఘనంగా విజయవంతం చేసిన కార్యకర్తలకు, నాయకులకు, సోషల్ మీడియా వారికి, కూటమి శ్రేణులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. మహానాడు సందర్భంగా పార్టీ కోసం 10 లక్షల రూపాయలను ఎమ్మెల్యే విరాళంగా అందజేశారు. ప్రతి మహానాడులో ఎమ్మెల్యే తనవంతుగా విరాళాలను ఇస్తున్నారు.

## సంక్షేమ హాస్టల్లో అన్ని వసతులు ఉన్నాయి



బాలాయపల్లి, మే 29 ప్రభాతవార్త: సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్లో అడ్మిషన్స్ కొరకు మ్యాట్రిన్ చెంచమ్మ సిబ్బంది మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తోంది అని తెలిపారు. విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం, బుక్స్ స్కాలర్షిప్స్ ఇస్తున్నట్లు చెప్పారు. పిల్లలను హాస్టల్లో చేర్పించాలని తెలిపారు.

## జనం మెచ్చిన నాయకుడు జక్కా వెంకయ్య




సూళ్లూరుపేట, మే 29 ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన జక్కా వెంకయ్య జనం మెచ్చిన నాయకుడని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుంద జక్కా వెంకయ్య 8వ వర్ధంతి, జక్కా సందర్భంగా నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో జక్కా వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో కేరడార్ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్లా ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సతీష్, మస్తాన్ రెడ్డి. మధ్యాహ్న భోజనం జిల్లా కార్యదర్శి కే విజయమ్మ, సిపిఎం పార్టీ సభ్యులు బి వీరాస్వామి, శాంతమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గరాజపట్నంలో సివిల్ రైట్స్ డే



వాకాడు, మే 29, ప్రభాత వార్త వాకాడు మండలం దుర్గ రాజపట్నం గిరిజన కాలనీలోని శుక్రవారం తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ అందిసున్న అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్యంగా పౌరువ హక్కులకు భంగం కలిగిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు, పౌర హక్కుల చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తులపై అవగాహన పెంచుకోవాలి

**- స్కిల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ మంజరి**



బాలాయపల్లి, మే 29 ప్రభాతవార్త: కిషోర్ బాలికలు జీవనోపాధి కోసం చేసే వృత్తులపై అవగాహన పెంచు కోవాలని స్కిల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణ మంజరి తెలిపారు. పట్టణంలోని స్థానిక ఐటిఐలో కిషోర్ వికాసం స్కిల్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనోపాధి కోసం పలు రకాల చేతులెత్తులపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం వర్తిస్తుందని చెప్పారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సిడిపివో శంషాబాద్ బేగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని సూచించారు. అందరూ ఎదుగుదలకు పౌష్టికర ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఇంకా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, మే 29 ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ.వేణుగోపాల్ శుక్రవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ రవిలతో పాటు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హంసవాహనంపై సరస్వతీ దేవిగా... కల్యాణ వేంకటేశ్వరుడు



తిరుపతి (నారాయణవనం),మే 29 ప్రభాతవార్త: టిటిడి ఆధ్వర్యంలోని నారాయణ వనంలో పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి హంసవాహనంపై స్వామి వారు అభయ మిచ్చారు. సరస్వతీదేవి అలంకారంలో తానే చదువుల తల్లినంటూ భక్తులను కటాక్షించాడు. ఉదయం స్వామివారు వేణుగోపాల కృష్ణుడి అలంకారంలో ఐదు తలల చిన్నశేష వాహనంపై భక్తులకు అభయప్రదానం చేశారు. వేణునాదంతో గోపికామనసులను హరించిన శ్రీకృష్ణుని రూపంలో కల్యాణ శ్రీనివాసుడు చిన్నశేషునిపై విహరించగా భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి గోవిందా.. గోవిందా నామస్మరణతో ఆలయ వీధులను మార్మోగించారు. ఈవాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్లు నాగరాజు,చంగల్ రాయులు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంతా ఉత్తుత్తే... తనిఖీలు చేసి తేల్చేసిన పోలీసులు



తిరుపతి,మే 29ప్రభాతవార్త: తిరుపతిలోని పలు హోటళ్ళకు శుక్రవారం ఉదయం బాంబు బెదిరింపు ఫోన్కాల్స్ రావడంతో సంచలనం కలిగించింది. ఓ వైపు యాత్రికుల రద్దీ, పెరిగిన సందర్శకుల సంఖ్యతో శుక్రవారం ఉదయం తిరుపతి లోని రాజ్పార్క్ హోటల్ లో బాంబు పెట్టామని బెదిరింపుకాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన హోటల్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో డిఎస్పీ భక్తవత్సలం నేతృత్వంలో అలిపిరి ఇన్ఛార్జి సిఐ పి.రామకృష్ణ ఆధ్వర్యంలో హోటళ్ల వద్దకు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చేరుకుని ముమ్మర తనిఖీలు చేశాయి. తనిఖీల్లో ఎలాంటి బాంబులు లేవని తేల్చడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# ప్రచార రథాన్ని ప్రారంభించినఎమ్మెల్యే

వరదయ్యపాలెం, మే 29 ప్రభాతవార్త:



బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం ప్రారంభించారు. ఏర్పాటు సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సారధ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్ కుమార్, జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష భరత్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని 36 మండలాల్లో బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, ప్రభుత్వ బడుల్లో పిల్లల నమోదును పెంచడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ప్రారంభమైన బడి పిలుస్తోంది కార్యక్రమం వరదయ్యపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వరదయ్య పాలెం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఈ సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం, జిల్లాలో మొదటి స్థానం సాధించిన దిశితసాయి, జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో నిలిచన రేఖలను ప్రత్యేకంగా అభినదించారు. అలాగే మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 500 మార్కులకు పైగా మార్కులు సాధించిన ఆరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలకు చెంది 65 మంది విద్యార్థులను శాసన సభ్యులు ఆదిమూలం, జిల్లా విద్యాధికారి కెవిఎస్ కుమార్‌లు అభినందించారు. ఒకే మండలంలో ఇంతమంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించడం మండలానికే గర్వకారణమని కొనియాడారు. అనంతరం సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం మాట్లాడుతూ విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడిఉందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఆధునిక వసతులతో రూపుదిద్దుకున్నాయని తెలియజేశారు. మన బడి, మన భవిష్యత్తు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికరణ, స్మార్ట్ టీవీలు, ఐ.ఎఫ్.పి (స్క్రీన్స్) ప్యానెల్స్ ద్వారా డిజిటల్ విద్యాబోధన వంటి అత్యాధునిక విద్యా ప్రమాణాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మండల విద్యాధికారి సరస్వతి మాట్లాడుతూ మండలంలో నిర్విరామంగా జరుగుతున్న బడి పిలుస్తోంది కార్యక్రమంలో 62 మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరడం జరిగిందని తెలియజేశారు. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమలో పిల్లల నృత్య ప్రదర్శనలు, యోగా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని విద్యాశాఖ అధికారులతో కలిసి సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా విద్యాశాఖ అధికారి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సాంప్రదాయ కోలాటాలు, తప్పెట వాయిద్యాలతో ఆహ్లాదకరంగా ప్రభుత్వ బడుల గొప్పతనాన్ని చాటుతూ యాత్ర సాగింది. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ విద్యా చైతన్య యాత్రలో సత్యవేడు శాసనసభ్యులు ఆదిమూలం, విద్యాశాఖాధికారి కె.వి.ఎస్. కుమార్, పుత్తూరు ఉపవిద్యాశాఖాధికారి మహేశ్వర రావు, సమగ్ర సెక్టోరియల్ అధికారి కె.ధనంజయ సారధి, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు, సర్వశిక్షా సిబ్బంది పాల్గొన్నారు. ఈ ప్రచార రథం వరదయ్య పాలెం నుండి ప్రారంభమై కాంబాకం, రామిరెడ్డి పాలెం, గోవర్ధనపురం, సిఎల్ ఎన్‌పల్లి, కదూరు, వెంకటరెడ్డి కండ్రిగ, పాండూరు మీదుగా గ్రామాలలో సాగింది. ఈ ప్రచార రథంతో పాటు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆటపాటలతో గ్రామ గ్రామాల్లో భారీ ఎన్రోల్మెంట్ డ్రైవ్ (విద్యార్థుల నమోదు ప్రక్రియ) నిర్వహించారు. వరదయ్య పాలెం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ కోలాటాలు, గోవర్ధనపురం విద్యార్థులు తప్పెట వాయిద్యాలతో ఆహ్లాదకరంగా ప్రభుత్వ బడుల గొప్పతనాన్ని చాటుతూ ఊరేగింపుగా సాగారు. ఈ భారీ విద్యా చైతన్య కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి, మండల ఇంచార్జ్ కె. ధనంజయ సారధి, వరదయ్య పాలెంమండల తహశీల్దారు సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ విజయ మ్మ, మండల విద్యాశాఖ అధికారులు జి.సరస్వతి, గున్నయ్య, వరదయ్యపాలెం మండల ఎస్.ఐ మల్లికార్జున్, డివిఎంసి నెంబర్ గుత్తి త్యాగరాజు, వరదయ్యపాలెం భారతీయ జనతా పార్టీ, అధ్యక్షులు, దిలీప్ రాయల్, చిత్తూరు తిరుపతి, జిల్లా జనసేన కార్యదర్శి తడ శ్రీనివాసులు, స్కూల్ కమిటీ అధ్యక్షులు, ఉదయ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్వశిక్ష సిబ్బంది, సిఆర్ ఎంటిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



పట్టణంలో జనసేన కార్యాలయం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పార్టీ ఆవిర్భవించి సుమారు 12 సంవత్సరాలు అవుతున్నా ఇక్కడ పార్టీ కార్యక్రమాలను 2014లో జనసేన తరఫున పోటీ చేసిన వినూత కోట పర్యవేక్షణలో జరిగేవి. ఆమె ఇంటి వద్దనే పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలను సాగించే వారు. అయితే ఆమెను పార్టీ సస్పెండ్ చేయటంతో కార్యకర్తలు ఎవరికి వారు కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారు. కూటమి ప్రభుత్వంలో సర్దుబాటుల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పగ్గాలను జనసేనకు అప్పగించారు. కూటమిలో భాగస్వామి అయినప్పటికి క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవటానికి జనసేన కేంద్ర కమిటి ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజక వర్గంకుస ంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దాంతో శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్త పేటలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ పార్టీ కార్యాలయానికి రంగులు దిద్దుతూ ముస్తాబు చేస్తున్నారు. దాంతో ఇక పార్టీ కార్యక్రమాలుసమావేశాలు పార్టీ కార్యాలయం నుంచి సాగుతాయి.

## గాలి,వర్షానికి ఐదు విద్యుత్‌స్థంభాలు నేలమట్టం

కార్వేటినగరం,మే 29 ప్రభాతవార్త:



గాలి,వర్షానికి ఐదు విద్యుత్‌స్థంభాలు నేలమట్టమైన సంఘటన కార్వేటినగరం మండలం ఆర్‌కెవిబిపేట పంచాయితి పరిధిలోని రాజులకండ్రిగ గ్రామానికి వెళ్ళె రోడ్డుమార్గంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం వర్షంతో పాటు బలమైన ఈదురుగాలులు రావడంతో రెండు విద్యుత్‌ట్రాన్స ఫార్మర్లలకు సంబంధించిన ఐదు విద్యుత్‌స్థంభాలు నేలమట్టమైంది. దీంతో గ్రామం పూర్తిగా అంధకారమైంది. పలుచోట్ల మామిడికాయలు నేలరాలింది. మామిడిరైతులకు నష్టం వాటిల్లింది.

## కావమ్మ తిరుణాళ్ళ

నాగలాపురం, మే 29 ప్రభాతవార్త:



నాగలాపురం పట్టణం వీకేఎం వీధిలో జరుగుతున్న శ్రీ కావమ్మ తిరుణాళ్లు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాగలాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నదురై సుధా శుక్రవారం ఆలయానికి విచ్చేసి శ్రీ కావమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువ కప్పి పూలమాల వేసి సత్కరించి మర్యాద చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రన్, ఉదయకుమార్, అజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉద్యోగులకు అభినందనలు

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 10శాతం కోటాలో పదోన్నతులు పొందిన ఉద్యోగులను సంఘం శుక్రవారం అభినందించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 10శాతం కోటాలో నాన్‌టీచింగ్ సిబ్బంది నుంచి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి పొందిన రాధికా ప్రియ, భువనేశ్వరి, వెంకటరమణ నాయక్, రియాజ్ తదితరులు పదోన్నతులు పొందారు. వారిని ఉమ్మడి చిత్తూరుజిల్లాల కమిటి అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వరరెడ్డి, సారధ్యంలో అభినందించారు. ఈ ప్రమోషన్‌కుస హాకరించిన ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, ఇంటర్‌బోర్డు కమిటి బోర్డు కమిషనర్ రంజిత్ బాషా, అర్జెడి సురేష్‌బాబు నాన్ టీచింగ్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## గంగమ్మ ఆలయంలో త్రిశూలం ఏర్పాటు

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి పానగల్ గంగమ్మ ఆలయంలో శుక్రవారం కొత్త త్రిశూలాన్ని ప్రతిష్టించారు. పురాతన కాలం నాటి త్రిశూలం శిధిలావస్థలో ఉండటంతో ఇక్కడ కొత్త త్రిశూలం ప్రతిష్టించాలని ఆలయ కమిటి నిర్ణయించింది. శుక్రవారం సుమూహూర్తంగ నిర్ణయించి శాస్త్రోక్తంగా ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ పూజారి సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి భభక్తులు రాగా స్థానిక ఆచారం మేరకు పూజలు నిర్వహించి త్రిశూలాన్ని ప్రతిష్టించారు. త్వరలో ఇక్కడ గంగమ్మజాతరను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఈ ప్రాంతానికి చెందిన యువత నాయకుడు సత్రవాడ ప్రవీణ్ బిజెపి నాయకుడు డిల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:

సమ్మర్ కంప్యూటర్ కోర్సు లకు ఉత్సా హవంతులైన వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూరి కోరారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ ముత్యాలమ్మగుడి వీధిలోని మీ సేవా కేంద్రంలో ఫండ మెంటల్ ఆఫ్ కంప్యూటర్స్ రె 15 రోజుల కాలవ్యవధిలో నేర్పించబడుతుందన్నారు. ఎంఎస్‌ఆఫీస్ కాలపరిమితి కూడా 15రోజుల్లో నేర్పించబడుతుందని సూరి వివరించారు. ప్రస్తుత కాలంలో ఏ ఉద్యోగానికి అయినా కంప్యూటర్ నాలెడ్జ్ ఎంతో అవసరం అని వివరించారు. అలాగే ఎంసెట్, ఈ సెట్, పాలిసెట్, జేఇఇ మెయిన్స్ ఏ ఉద్యోగాలు చేయాలన్నా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పని సరి అని వివరించారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూర్యప్రకాష్ వివరించారు.

## గ్రామ దేవతలకు జాతర్లు,పొంగళ్ళు

ఏర్పేడు,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాల్లో జాతరలు,పొంగళ్ళు విస్తృతంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పేడు మండలం నాగంపల్లి గ్రామంలో బంగారమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ంలో శుక్రవారం జాతరకు హాజరైన శాసనసభ్యుడు బొజ్జల వవెంకటసుధీర్‌రెడ్డి బంగారమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు. తరువాత మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతుంది. వేసవి కాలంలో గ్రామాల్లో జాతరలు,పొంగళ్ళు నిర్వహించటం అలాగే పాండురంగ స్వామి తిరునాళ్ళు నిర్వహించటం కొన్ని గ్రామాల్లో మతసామరస్యానికి నిదర్శనంగా జెండా పండగలను నిర్వహించటం ఆనవాయితిగా వస్తుందని సుధీర్‌రెడ్డి వివరించారు. ఏ గ్రామంలో అయినా ఆ ప్రాంత ప్రజలు తమ గ్రామాన్ని చల్లంగా చూడాలని పాడిపంటలతో తులతూ గాలని కోరూతూ గ్రామ దేవతలకు పూజలు నిర్వహిస్తున్నారని ఇది శాంతికి మార్గం అన్నారు. ప్రతి గ్రామంలో ఆధ్యాత్మిక చింతన ఉంటే శాంతి భద్రతలు సజావుగా ఉంటాయని సుధీర్‌రెడ్డి వివరించారు.

# తిరుపతి డివిజన్

## దైవారాధనతోనే ఉత్తీర్ణులు కావాలి : రేహాన్

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



మనిషికి ఇహలోకం శాశ్వతం కాదని ఇది పరీక్షా నిలయం అనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇక్కడ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలంటే ప్రతి ఒక్కరు దైవారాధనతోనే ఉత్తీర్ణులు కావాలని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియామస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్ధనల తరువాత మాట్లాడుతూ నేడు మనం ఈమాన్‌కు దూరమౌతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. మానవునికి ఈ ప్రపంచం ఓ మజిలి మాత్రమే అని గుర్తించు కోవాలన్నారు. ఇక్కడకు మనం వచ్చింది. వెళ్ళటానికే అని గుర్తించాలన్నారు. ఇక్కడ మనం నిత్యం బాధలంటూ ఇబ్బంది పడుతున్నారని అయితే ఇందుకు మూలం ఏమిటో తెలుసుకోలేక పోతున్నారు. అయితే ఐదుపూటలా తనను ఆరాధించాలని సూచించాడన్నారు. మానవుడు ఆచరించాల్సి న విధి విధానాలను అల్లాహ్ మహమ్మద్ ప్రవక్త ద్వారా దిశ దెశ విధానాలను సూచించారన్నారు. మనం రోజు రోజుకు దైవారాధానకు దూరమౌతూ సుఖం లేదనుకుంటే ఎలా? ఎప్పుడైతే మసీదులో అజా మొదలౌతుందో అప్పుడు మన అడుగులు మ సీదు వైపు పడాలన్నారు. ఆయన ఆరాధనలో గడిపేవారికి ఎలాంటి కష్టాలు, నష్టాలుండవని గుర్తించుకోవాలన్నారు.

## శివయ్యసేవలో రాజమండ్రి ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను రాజమండ్రి శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కుటుంబసభ్యులతో కలసి జరుపుకున్నారు. వారికి ఆలయ మ ర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బి,కెవవెంకటేశులు, ప్రోటోకాల్ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితుల వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఆయన ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజ లు జరిపించుకోవాలని కోరగా ఇఓ వెంకటేశులు సహస్రలింగేశ్వరుఇ ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. పూజల తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. పూజలు తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈకార్యక్రమాలలో ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సె పెక్టర్ సుదర్శనం దామోదర్ పాల్గొన్నారు.

## మూటాలమ్మకు మొక్కులు తీర్చుకున్న భక్తులు

శ్రీకాళహస్తిరూరల్,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామ చెరువు కట్టమీద వెలసిన మూటాలమ్మకు ఓభక్తుడు మొక్కులు తీర్చుకుంటు న్నాడు. మూడు రోజుల పాటు ప్రతి రోజూ వందలాదిమందికి భోజన వసతి కల్పించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇక్కడ సంతానం కోసం మొక్కుకొని చెల్లింపులో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు జరపాలని నిర్ణయించారు. అరకొత్తూరు గ్రామానికి చెందిన అనం మేటి వెంకటేశ్ దంపతులు ఇక్కడ మొక్కుకొవటంతో వారికి సంతానం కల్గిందని దాంతో వారు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొనుటకు నిర్ణయించి పూజలు అభిషేకాలు జరిపించారు. ఈ కార్యక్రమాలను పూజారి శ్రీనివాసులు రెడ్డి సారధ్యంలో నిర్వహించారు. ఉభయదాతలు అన్నం బేటి ఆర్ముగం, గంగాబాయి, ఏ.వెంకటముని,ఏ లక్ష్మమ్మ, ఏ.మునిరత్నం, ఏ.రాజేశ్వరి ఆనందరెడ్డి పాల్గొన్నారు.

## దోభీఘాట్ గోడను నిర్మించండి

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ దోభీఘాట్ వద్ద రక్షణ గోడను నిర్మించాలని రజక సంఘం కోరుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పానగల్‌కు సంబంధించిన దోభీఘాట్ ప్రాజెక్టు వీధిలో ఉంది. ఇక్కడ పురాతన కాలం నుంచి రక్షణ గోడ ఉండేది. ఇటీవల మున్సి పల్ అధికారులు మురుగునీటి కాలువల విస్తర్ణలో భాగంగా గోడనుకూల్చి వేసారు. ఈ సందర్భంగా స్థానికులు కాలువ నిర్మాణం సందర్భంగా మున్సి పల్ అధికారులకు మొరబెట్టుకుంటూ ఎవరైతే చనిపోతే ఈమార్గం గుండానే వెళ్ళాలని గోడ రక్షణగా ఉంటుందని వివరించారు. కాలువ నిర్మాణం సందర్భంగా మున్సి పల్ అధికారులు కాలువ నిర్మాణం తరువాత గోడ నిర్మిస్తామని భరోసా ఇచ్చారన్నారు. కానీ కాలువ నిర్మించుకున్న అధికారులు తరువాత పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం శవాన్ని తీసుకెళ్ళేటప్పుడు ఇరుకు దారి కావటంతో కాలు జారి కాలువలో పడుతున్నారని వివరించారు. ఇప్పటికైనా మున్సి పల్ అధికారులు స్పందించి గోడను నిర్మించాలని రజక సంఘంతో పాటు ప్రాజెక్టువీధి వాసులు కోరుతున్నారు.

## లేబర్ కాంటాక్టు కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:



శ్రీకాళహస్తిలో లేబర్ కాంటాక్టు కో -ఆపరేటివ్ సొసైటీని శుక్రవారం ప్రారంభించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాటు చేసిన ఈ సొసైటి కార్యాలయాన్ని శక్తి మల్టిస్టేట్ లేబర్ సంస్థ వారు నిర్వహిస్తారు. ఈ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సారధ్యంలో నడుస్తుందని ప్రారంభోత్స వం కార్యాక్రమాలు వివరించారు. ఈ కార్యాలయం ప్రారంభోత్స వంలో ముఖ్యఅతిథిగా చైర్మెన్ బిజీబాలు, స్టాండింగ్‌కౌన్సి ల్ సభ్యుడు సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ ఆర్ రాజేష్‌కుమార్, జిఎం శంకర్‌గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ సంస్థకు డైరెక్టర్‌గా జి.లక్ష్మి వెంకట ముని ని నియమించినట్లు వివరించారు. ఈ సంస్థను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రారంభించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించబడుతుందని వివరించారు. బ్యాంకు సెక్యూరిటి గార్డులు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో అవకాశాలను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ ఆమోదంతో ఈ సంస్థను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యక్షుడు జి.అశోక్‌కుమార్, సహాయ డైరెక్టర్ జి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీజీసెట్2026 ఫలితాల విడుదల

## -91.55 శాతం ఉత్తీర్ణత.. పలు విభాగాల్లో విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ పరీక్షలను శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విజయవంతంగా నిర్వహించింది.మే 8 నుంచి 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా 23 కేంద్రాల్లో జరిగిన పరీక్షలకు 19,118 మంది నమోదు చేసుకోగా, 16,406 మంది హాజరయ్యారు. వీరిలో 15,020 మంది అర్హత సాధించి మొత్తం ఉత్తీర్ణత శాతం 91.55గా నమోదైంది.సబ్జెక్టుల వారీగా కంప్యూటర్ సైన్స్‌లో 98.49శాతం, ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో 98.43 శాతం, ఇంగ్లీష్‌లో 98.68 శాతం, జువాలజీలో 97.16 శాతం, బోటనీలో 96.33 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కెమికల్ సైన్సెస్‌లో 82.92 శాతం, ఫిజికల్ సైన్సెస్‌లో 93.06 శాతం ఫలితాలు నమోదయ్యాయి. రాష్ట్ర స్థాయిలో పలు విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బోటనీ విభాగంలో ఇందుర్తి వీఎన్ఎస్ హితశ్రీ 94 మార్కులతో తొలి ర్యాంక్ సాధించగా, సయ్యద్ నూర్‌జహాన్ రెండో ర్యాంక్, మిద్దిపాటి స్పందన మూడో ర్యాంక్ పొందారు.హిస్టరీ విభాగంలో టెర్లు సిరీష 97 మార్కులతో మొదటి స్థానం దక్కించుకోగా, సుసర్ల వెంకట సత్య సూర్య స్వాతి రెండో స్థానం సాధించారు. మడక లోకేష్, పెదడ వెంకట సంతోష్ కుమార్‌లు నాలుగో ర్యాంక్ పొందారు.లైఫ్ సైన్సెస్ విభాగంలో పొరాలు శ్రీనివాసులు ధాత్రి 99 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, మేడవరపు శ్రీ సూర్య లలిత అమృత, ఎన్. యజ్ఞ రత్న ప్రియ వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచారు.ఫిజికల్ సైన్సెస్ విభాగంలో షేక్ పాపాభాయ్ గారి రీహానా పర్వీన్ 99 మార్కులతో తొలి ర్యాంక్ సాధించగా, రాజకీయ శాస్త్రంలో నాదెండ్ల వెంకట తరుణ్ ప్రథమ స్థానం దక్కించుకున్నారు.స్టాటిస్టిక్స్ విభాగంలో మాకిరెడ్డి రోషిత, రాచమల్లు లలిత కుమారి రెండో ర్యాంక్ సాధించగా, శరణ్య పెరుమాళ్ మూడో ర్యాంక్ పొందారు. తెలుగు విభాగంలో మాచర్ల మహిమ ఈశ్వర్య తొలి స్థానం సాధించగా, పదాల కేదారేశ్వరి రెండో స్థానం, గండ్ల శణ్ముఖి మూడో స్థానం సాధించారు. తమిళ విభాగంలో వి.ఎం. మహేశ్వరి తొలి ర్యాంక్ పొందారు.ఈ సందర్భంగా ఎస్వీయూ వీసీ టాటా నరసింగరావు, కన్వీనర్ వి. పద్మావతి పరీక్షల నిర్వహణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఎస్‌సీహెచ్‌ఈ, కృతజ్ఞతలు తెలిపారు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఆచార్య దేవ ప్రసాద్ రాజు ,టీమ్ మెంబర్స్ ఆచార్య విజయ లక్షి ్మ,సపోర్టింగ్ స్టాఫ్ కామేష్,నాగభూషణం ,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి డివిజన్

## నిలిచిపోయిన ఆర్ఓ ప్లాంట్లకు మళ్లీ ప్రాణం

తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త :




మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలోని లింగవరం, వరగల్లి గ్రామాల్లో పనిచేయకుండా ఉన్న ఆర్ఓ తాగునీటి ప్లాంట్లను పునరుద్ధరించారు. ఈ చర్యతో వెయ్యిమందికి పైగా గ్రామస్థులకు సురక్షి త తాగునీరు అందుబాటులోకి రానుంది.ఏడాదికి పైగా నిలిచిపోయిన ప్లాంట్ల వల్ల గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కంపెనీ ఫిల్టర్లు, పంపులు మార్చి మరమ్మతులు చేపట్టి ప్లాంట్లను ఆధునీకరించింది. అనంతరం వాటిని పంచాయతీలకు అప్పగించింది.ఈ సందర్భంగా రాజిందర్ సింగ్ అహుజా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాల మెరుగుదలకు సంస్థ కట్టుబడి ఉందన్నారు.అలాగే ఇటీవల తమ్మినపట్నం, మోమిడి, లింగవరం, వరగల్లి గ్రామాల్లో 35 సోలార్ వీధి దీపాలను కూడా ఏర్పాటు చేసి 2,000 మందికి పైగా ప్రజలకు ప్రయోజనం కల్పించినట్లు సంస్థ వెల్లడించింది.

## యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్, సిడాప్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశాల మేరకు తిరుపతిలోని ఎస్వీసీసీ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లక్ష ్యంగా పెట్టుకున్న 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి రూ.13,500 నుంచి రూ.30,000 వరకు వేతనాలు లభిస్తాయని చెప్పారు. యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని సూచించారు.ఉద్యోగాల్లో ఎంపిక కాని వారికి తిరుపతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ ద్వారా ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో ఇప్పటివరకు 7 మినీ జాబ్ మేళాలు, 5 మెగా జాబ్ మేళాలు నిర్వహించగా, వాటి ద్వారా 1,694 మంది బహుళ జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు వెల్లడించారు.శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆఫర్ లెటర్లు అందజేశారు. ఈ జాబ్ మేళాకు 21 బహుళ జాతీయ కంపెనీలు హాజరుకాగా, 302 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వారిలో 155 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కాగా, మరో 37 మంది ఇంటర్వ్యూలకు షార్ట్‌లిస్ట్ అయ్యారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు చామంచి శ్రీనివాస్,జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజ, ప్రజాప్రతినిధులు, ఏపీఎస్ఎస్‌డీసీ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి డివిజన్లో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు

-ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు

చిత్తూరు, మే 29 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్లో రూ.30 నుండి రూ.40 లక్షల మేరకు అభివృద్ధి పనులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోడిగుంటపల్లి లో శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు రూ.20 లక్షలతో నిర్మించిన సి ఆర్ సి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదన్నారు. ఉద్యాన శాఖ ద్వారా జిల్లాకు రూ.300 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండు సంవత్సరాల్లో అభివృద్ధి ఏ మేరకు జరిగిందో అందరి కళ్ళకు కనిపిస్తుందన్నారు. గత శతాబ్దాలుగా జరుగని అభివృద్ధి ప్రస్తుతం వేగంగా జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, చూడ చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మాజీ మేయర్ అముద, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయప్పా, స్థానిక క్లస్టర్, డివిజన్, బూత్ ఇన్చార్జీలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందుతున్న సెల్వరాజ్‌కు ఘన సన్మానం

తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త:



ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సుమారు 30 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి మే 30న పదవీ విరమణ పొందుతున్న సీనియర్ మెకానిక్ డి. సెల్వరాజ్‌కు సహోద్యోగులు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బి. మనోజ్ కుమార్ సింగ్, ది గురు ప్రసాద్, ఏ. ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని సెల్వరాజ్‌కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. ఉద్యోగ జీవితంలో ఆయన నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేస్తూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. విద్యార్థులకు, సహోద్యోగులకు ఎల్లప్పుడూ సహకరిస్తూ అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల సేవలో ఎన్నో సాంకేతిక పనులను సమర్థవంతంగా నిర్వహించి విభాగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు.సెల్వరాజ్ మాట్లాడుతూ తనకు సహకరించిన అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో అందరి సహకారం ఎప్పటికీ మరువలేనిదని భావోద్వేగంగా చెప్పారు. అనంతరం సహోద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షి ంచారు.

## చిరునవ్వు పుస్తకావిష్కరణ

తిరుపతి హెల్త్, మే 29 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న పుస్తకం చిరునవ్వు పుస్తకావిష్కరణ ప్రెస్ క్లబ్, తిరుపతిలో ఘనంగా జరిగింది.




పాత్రికేయ మిత్రుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథి, జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు అరవ జైపాల్, డా. శివకుమార్, విచ్చేసిన పుర ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఈ పుస్తకాన్ని ఏపీఎస్ఆర్టీసి మంగళం డిపోలో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న గుండ్లూరు సుబ్రమణ్యంకి అంకితమిచ్చారు. పిదప బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండ్లూరు సుబ్రహ్మణ్యం చిరునవ్వు పుస్తకం గురించి మాట్లాడుతూ పసిపిల్లలు పుస్తకం చిరునవ్వు పుస్తకం ఒక పవిత్ర గ్రంథంతో పోల్చుతూ ప్రసంగించారు. తరువాత ఆత్మీయ అతిథులు రెడ్డి కుమార్, పోతాని సుధాకర్, సువర్ణ ఆనంద, సాహితీవేత్తలు ఆర్.సి. కృష్ణస్వామి రాజు, కళాకారులు, శ్రేయోభిలాషులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ముగిసిన వేసవి శిబిరం

సత్యవేడు, మే 29 ప్రభాతవార్త:



శ్రీసిటీ వేసవి శిబిరం(సమ్మర్ క్యాంపు) తమకు విజ్ఞానం, వివిధ అంశాలతో నైపుణ్య శిక్షణతో పాటు వినోదం, ఆహ్లాదాన్ని పంచిందంటూ విద్యార్థులు పేర్కొన్నారు. గత నెల 27న ఇరుగుళం జడ్పీ హైస్కూలులో ప్రారంభమైన వేసవి శిబిరం శుక్రవారంతో ముగిసింది. స్థానిక అకార్డ్‌స్కూలు సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి శిబిరం పట్ల విద్యార్థులు తమ అభిప్రాయాలను, మధురానుభూతులను పంచుకున్నారు. తమ ప్రాంతంలో గతంలో ఇలాంటివి అందుబాటులో లేవని, ఉచిత భోజన, వాహన వసతితో పాటు చక్కని శిబిరం ఏర్పాటు చేసిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతిలోని జంతు సంరక్షణ కేంద్రం, సైన్స్ సెంటర్, ఇస్కాన్ ఆలయం క్షేత్ర పర్యటనలు, శ్రీసిటీలోని పెప్సీ, వైటల్ పేపర్స్ పరిశ్రమలు, నర్సరీ సందర్శనలకు తీసుకెళ్లారు. స్థానిక అపోలో హెల్త్‌కేర్ సెంటర్, శంకర నేత్రాలయ, కేర్ డెంటల్ వారిచే జనరల్ హెల్త్, నేత్ర,పంటి వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు చేశారు. శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి వివిధ కోర్సులతో ఈ కార్యక్రమాన్ని రూపొందించి మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంజిత రమేష్ కుమార్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.శ్రీసిటీ ఫౌండేషన్, సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనలో వివరాలు నమోదు చేసుకోండి

విజయపురం, మే 29 ప్రభాతవార్త:

జనగణన ప్రక్రియలో వివరాలు తప్పక నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆన్‌లైన్‌లో స్వీయ గణన పోర్టల్ ద్వారా కాని, ఇంటి వద్దకు గుర్తింపు కార్డుతో విచ్చేసే ఎన్యుమరేటర్ల వద్ద కాని, ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. స్వీయ గణన ద్వారా, ఎన్యుమరేటర్ల ద్వారా వివరాలు నమోదు చేసుకుని వారు మండల తహసీల్దార్ 9491077037 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో గెరిగె ఊరేగింపు

పుత్తూరు రూరల్, మే 29 ప్రభాతవార్త:

పుత్తూరు మండలపరిధిలోని ఉత్తరపు కండ్రిగ గ్రామంలో వెలసిన గ్రామదేవత శ్రీ అంకాళపరమేశ్వరి అమ్మవారి తిరుణాళ సందర్భంగా గెరిగె పురవీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంల పలు గ్రామాల్లో ఊరేగించారు. మూడు రోజుల పాటు ఈ తిరుణాళ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటా ఈ తిరుణాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో అమ్మవారి ప్లెక్సీ బోర్డు, విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించారు.

## ముగిసిన ప్యాలియేటివ్ కేర్ శిక్షణ కార్యక్రమం

తిరుపతి హెల్త్, మే 29 ప్రభాతవార్త:



తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల శ్రీ వెంకటేశ్వర రామనారాయణ రూయా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్యాలియేటివ్ కేర్‌పై అవగాహన, సెన్సిటైజేషన్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా. రవిప్రభు, సూపరింటెండెంట్ డా. మనోహర్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎస్ఆర్ మెడికల్ కాలేజ్, కడప మెడికల్ కాలేజ్, మదనపల్లి ఆసుపత్రి, ఆత్మకూరు ఆసుపత్రి, ప్రొద్దుటూరు ఆసుపత్రిల నుంచి మొత్తం 47 మంది వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా మంగళం పీహెచ్‌సీ హోమ్ కేర్ ఓరియంటేషన్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్యాలియేటివ్ కేర్ విభాగాధిపతి డా. రోజారమణి అందజేసిన ఆధునిక ప్యాలియేటివ్ కేర్ వ్యవస్థకు పునాది వేసిన డేమ్ సిసిలీ సాండర్స్ చిత్రపటాన్ని ప్రిన్సిపల్ డా. రవిప్రభు ఆవిష్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం ఏసీఎస్ఆర్, కడప, మదనపల్లి, ఆత్మకూరు, ప్రొద్దుటూరు ఆసుపత్రుల్లో ప్యాలియేటివ్ కేర్ కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతీయంగా ప్యాలియేటివ్ కేర్ సేవలు మరింత విస్తరించి, రోగులకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ టి భారతి, ఏఆర్ఎంఒ డాక్టర్ హరికృష్ణ, వైద్యులు,వైద్య సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్వో వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## డైనమోస్ ఫుట్బాల్ క్లబ్ సేవలు అభినందనీయం

### - ఫుట్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు సభలో వక్తలు

*తిరుపతి క్రీడ, మే 29 ప్రభాతవార్త:* డైనమోస్ ఫుట్బాల్ క్లబ్ సేవలు అభినందనీయమని ఫుట్బాల్ సమ్మర్



కోచింగ్ క్యాంప్ ముగింపు సభలో వక్తలు కొనియాడారు. తిరుపతి ఎస్వి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో శుక్రవారం సాయంత్రం నాలుగున్నర గంటలకి ఫుట్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జిల్లా స్పోర్ట్స్ అధికారి శశిధర్, తైన మాస్ సీనియర్ మెంబర్లు అయిన చంద్రారెడ్డి, మున్నయ్య, గుండ్లూరి రమణలు హాజరైయ్యారు. ఈ సమ్మర్ క్యాంపులో డైనమోస్ ఫుట్బాల్ క్లబ్ నుండి ప్రతిరోజు పిల్లలకి గుడ్డు, అరటిపండు ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ క్యాంపులో పాల్గొన్న పిల్లలకి 63 మందికి టీ షర్టు, షార్ట్ క్లబ్ తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగడానికి సహాయపడిన దాతలు ఆశ, పిసి శ్రీనివాసులు, డైనమాస్ క్లబ్ సీనియర్ మెంబర్లు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ క్లబ్బు అందించిన సహాయ సహకారాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెంబర్లు శ్రీనివాసులు నాయుడు, రెడ్డప్ప, ఎత్తి రాజులు, రమేష్, కోచ్ వినోద్, డాక్టర్ వినోద్, భాస్కర్, ప్రభాకర్, సహాయ సహకారాలు అందించారు.

## ఆలయానికి నామ పలక అందజేత

పుత్తూరు రూరల్, మే 29 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని రైల్వే కోటర్స్‌లో శ్రీ నాగాలమ్మ దేవాలయంకు పుత్తూరు పట్టణంలోని మాత్ర మెడికల్స్ నిర్వాహకులు నవీన్ డిజిటల్ నామ పలక శుక్రవారం అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందించిన నవీన్‌కి దేవాలయ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళా రిజర్వేషన్‌కు లోకేశ్ పునాది

తిరుపతి,మే 29ప్రభాతవార్త:



మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్‌కు బలమైన పునాది వేసిన మంత్రి నారాలోకేశ్ గొప్ప నేతఅని తెలుగు మహిళలు తెలిపారు. మహిళా సాధికారతకు బాటలు వేసినందుకు ధన్యవాదాల తెలిపారు. తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మన్నూరు సుగుణమ్మ, నాయకురాలు బట్టే వెంకట కీర్తి,సూళ్లూరుపేట లీలితి నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహిళా రిజర్వేషన్లు, మహిళలకు ప్రాధాన్యత పేపర్లు, ప్రకటనలకే పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చేలా మహానాడులో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అఆన్నారు. ఈ నిర్ణయం ఎంతోమంది మహిళలకు గృహాలకే పరిమితం కాకుండా ప్రజా సేవలో భాగస్వామ్యులయ్యేందుకు ఉజ్వల భవిష్యత్ కల్పించేందుకు బాటలు వేస్తుందన్నారు.

# ఎస్వీయూలో లంచాలపై ఉక్కుపాదం!

తిరుపతి విద్య, మే 29 ప్రభాతవార్త :



ఎస్వీయూలో సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో చోటుచేసుకున్న అవినీతి, ఫేక్ చలాన్ల వ్యవహారంపై యూనివర్సిటీ అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. విద్యార్థుల నుంచి లంచాలు వసూలు చేయడం, నకిలీ చలాన్ల ద్వారా అక్రమాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి రావడంతో అప్రమత్తమైన యూనివర్సిటీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపట్టింది. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో లంచం ఇవ్వొద్దు. లంచం తీసుకోవొద్దు అనే సందేశంతో ప్రత్యేక డిజిటల్ బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే ఫిర్యాదుల స్వీకరణ కోసం టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

త్వరలో యూనివర్సిటీలోని ప్రతి సెక్షన్ ఎదుట అవినీతి నిరోధక బోర్డులు ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించారు.ఈ సందర్భంగా వీసీ టాటా నరసింగరావు మాట్లాడుతూ, సర్టిఫికెట్ల కోసం వచ్చిన 5,600 దరఖాస్తుల్లో ఇప్పటివరకు 27 ఫేక్ చలాన్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో మరికొన్ని అనుమానాస్పద చలాన్లు కూడా ఉన్నట్లు బయటపడిందని, వాటిపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.ఇప్పటికే ఈ వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులు, మధ్యవర్తులపై పలు సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితుల పాత్రపై సమగ్ర విచారణ కొనసాగుతోందని చెప్పారు.

ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు ఉద్యోగులు అవినీతికి పాల్పడటం దారుణమని మండిపడ్డారు. అవినీతికి పాల్పడిన వారిని వెంటనే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.యూనివర్సిటీలో పారదర్శక వ్యవస్థను తీసుకురావాలని, విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరాయి.

## బంగారు గొడుగు ఊరేగింపు

తిరుపతి,మే 29ప్రభాతవార్త:



తిరుపతి గోవిందరాజస్వామికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భగవంతుడు ఊరేగే వాహనాల్లో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. రథస్తం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే అనే ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తాయి. శనివారం ఎంతో విశిష్టమైన రోజే నేటి ఉదయం గోవిందరాజస్వామి అధిరోహించే రథంపై బంగారుగొడుగును అమర్చారు. కల్యాణకట్టమిరాశీదారుడు పంతులుగారి రామనాథం ఆధ్వర్యంలో బంగారు గొడుగును ఊరేగింపుగా ఆలయ మాఢవీధుల్లో తీసుకొచ్చి రథంపై ప్రతిష్టింప జేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థల ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివం తదతరులు పాల్గొన్నారు.